




మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 155 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 29 మే 2025 | వెల : 2-00


# నా బలం, బలగం తెదేపా






- నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: చంద్రబాబు
- దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తా
- కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం
- హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం.

**స్వర్ణసాగరం కడప**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహానాడులో ఆయన మాట్లాడుతూ.. ఇంతవరకు శక్తిమేర పార్టీని సమర్థంగా నడిపానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నా బలం, బలగం.. టీడీపీ నాయకులు, కార్యకర్తలేనని పేర్కొన్నారు. ఇంతవరకు జరిగిన అన్ని మహానాడుల కంటే కడప మహానాడు ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు టీడీపీ ఉంటుందని, రానున్న 40 ఏళ్లకు ప్రణాళికలు రూపొందించుకున్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్షనిజం, నక్సలిజాన్ని తుదముట్టించిన పార్టీ టీడీపీ అన్నారు. గత ఐదేళు ఏపీలో శాంతిభద్రతలు లేవని, వైసీపీ హయాంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయిని హత్య చేసి ఆ నింద మనపై మోపాలని చూశారని అయితే తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదన్నారు. తప్పు చేసిన వారిని ఎట్టిపరిస్థితిలోనూ వదిలిపెట్టేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం" అని చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. శాంతిభద్రతలను ఎవరూ తమ - మిగతా3లో



## మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం

- ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్
- మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్‌లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు.

# చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన



- టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ.
- చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నారు
- సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు
- రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్ట్‌లు ఇద్దాం: వైఎస్ జగన్
- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది
- తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు.
- చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన: వైఎస్ జగన్

**స్వర్ణసాగరం గుంటూరు**

తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంపై, ఆ పార్టీ అధినేత చంద్రబాబు పై మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బుధవారం పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీలో బాబు సర్కార్ ఎన్నికల హామీల అమలును ప్రశ్నించారాయన. టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ. మహానాడు పెద్ద డ్రామా. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నారు. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుంది?. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమస్యలు చెప్పి, ఎక్కువ పరిష్కారాలు పొందిన వాళ్లు టీడీపీ వాళ్లే. ఎమ్మెల్యేలు వద్దన్నా.. వారికి మనం మంచి చేశాం. కానీ, - మిగతా3లో



## 14 పంటలకు ఎంఎస్‌పీ పెంపు

- బద్వేల్-నెల్లూరు 4లేన్ రోడ్డు అభివృద్ధికి కేంద్రం ఆమోదం
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.
- బద్వేల్-నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణకు ఆమోదం
- 3,653 కోట్ల రూపాయలతో బద్వేల్-నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణ
- రత్లాం-వార్ధా మధ్య రైల్వే లైన్‌కు ఆమోదం




## ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు

- ఇంతకంటే సాక్ష్యం ఏంకావాలి
- ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయి
- జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతం
- పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయి

## కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!

- తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు
- కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్‌ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడి
- కొవిడ్ నిర్ధారణ పరీక్షలు విస్తృతం



## అంతిమ లబ్ధిదారునికి నగదు ఎలా చేరవేశారు?

- రాజ్ కెసిరెడ్డిని ప్రశ్నించిన ఈడీ
- సుమారు 100 ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు సమాచారం.
- ఇప్పటికే మద్యం స్కామ్‌లో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు



**స్వర్ణసాగరం విజయవాడ**

మద్యం కేసులో కీలక నిందితుడు రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదు చేశారు. ఇవాళ ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈడీ అధికారులు జైల్లో రాజ్ కెసిరెడ్డి నుంచి సమాచారం రాబట్టారు. మద్యం కేసులో నగదు అక్రమ రవాణాపై కెసిరెడ్డిని - మిగతా3లో

# ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు


**సింగపూర్:** పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎండగట్టారు. ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయని చెప్పారు. జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతమమని చెప్పారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా అధికారంలో ఉన్న ప్రభుత్వంతో తమకు విభేదాలు ఉండొచ్చని, కానీ నా దేశం, నా దేశ భద్రత విషయానికి వచ్చేటప్పటికి శక్తివంచన లేకుండా పోరాడతామని అన్నారు. దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, అలాంటి సందర్భాల్లో రాజకీయ ప్రయోజనాలను పట్టించుకోమని తెలిపారు. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయని, ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ మిలటరీ ఉన్నతాధికారులు పాల్గొనడమే ఇందుకు బలమైన నిదర్శనమని అన్నారు. పబ్లిక్ డొమైన్‌లో అందరూ వీటిని చూశారని, ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. జాతీయ భద్రతకు సంబంధించిన కీలక మెసేజ్‌లను విస్తృత వ్యాప్తిలోకి తీసుకువస్తూ సోషల్ మీడియా సత్తా చాటుకుంటోదన్నారు. సంప్రదాయ దౌత్యం కంటే వేగంగా సోషల్ మీడియా దూసుకెళ్తోందని ప్రశంసించారు. ఇండియన్ హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ, ఇండియా-సింగపూర్ మధ్య 60 ఏళ్ళుగా బలమైన సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. పరస్పరం మరింత సహకరించేదుకు డిజిటల్ స్పేస్,




స్కిల్లింగ్, హెత్, మారటైమ్, ఎయిర్ కనెక్టివిటీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆరు కీలక రంగాలను గుర్తించామని చెప్పారు. జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా సారథ్యంలో సింగపూర్‌లో పర్యటిస్తున్న ఎంపీ ప్రతినిధుల బృందంలో అపరాజిత సారంగి (బీజేపీ), టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ, బ్రిజ్ లాలా (బీజేపీ), జాన్ బ్రిట్రాస్ (సీపీఎం), ప్రదాన్ బారుహ్ (బీజేపీ), హేమాంగ్ జోషి (బీజేపీ), సల్మాన్ ఖుర్షీద్, మోహన్ కుమార్ ఉన్నారు.

# కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో కొవిడ్ కేసులు మళ్లీ కలకలం రేపుతున్నాయి. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. మంగళవారం రాత్రి నాటికి దేశంలో 1010 క్రియాశీల కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడించింది. ఇతర దేశాలతో పోలిస్తే.. మన దగ్గర వైరస్ వ్యాప్తి తక్కువగానే ఉన్నప్పటికీ జాగ్రత్తగా ఉండాలని వైద్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొవిడ్ కేసులు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు. గతంలో ఇన్ఫెక్షన్లు సోకడం, టీకాలు వేసుకోవడం ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తి క్షీణించడం కూడా ఒక కారణమని పేర్కొంటున్నారు. ఇమ్యూనిటీ క్షీణించడం ద్వారా వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తులు తిరిగి వైరస్ బారిన పడే అవకాశం ఉండొచ్చని విశ్లేషిస్తున్నారు. అయితే, జేఎన్.1 ఉపరకమైన ఎన్‌బీ 1.8.1 వంటి కొత్త వేరియంట్లు బాధితులపై తీవ్రమైన ప్రభావం చూపినట్లు మాత్రం ప్రస్తుతానికి ఎలాంటి రుజువుల్లేవు.



**కొవిడ్ నిర్ధారణ పరీక్షలు విస్తృతం చేయాలి**

ఇతర శ్వాసకోశ వ్యాధుల్లాగే కరోనా కూడా చల్లని, అధిక తేమతో కూడిన పరిస్థితుల్లో వేగంగా వ్యాప్తి చెందే లక్షణం కలిగినదే. దేశంలోని అనేక నగరాల్లో సీజనల్ ఫ్లూ, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతున్న వాతావరణం కూడా కరోనా వ్యాప్తికి అనుకూలంగా ఉన్నట్లు కనబడుతోంది. మరీ ముఖ్యంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల గాలిలో తేమ శాతం అధికంగా ఉండటం కూడా ఈ వైరస్ మళ్లీ వ్యాప్తి చెందడానికి కారణం కావొచ్చనే విశ్లేషణలూ వినబడుతున్నాయి. దీనికితోడు ప్రస్తుత పరిస్థితుల్లో కొవిడ్ టెస్టింగ్, జన్యుపరమైన నిఘా తగ్గడం వంటివీ మరో కీలకాంశమని పలు కథనాలు పేర్కొంటున్నాయి.

కొవిడ్-19ను ఎండమిక్‌గా గుర్తించినప్పటి నుంచి సాధారణ పరీక్షలు, జన్యుశ్రేణిపై విశ్లేషణలు, పర్యవేక్షణ కొరవడిన నేపథ్యంలో ఈ వైరస్ మళ్లీ వ్యాపించడానికి కారణమని పలువురు విశ్లేషిస్తున్నారు. సింగపూర్, ఇతర ఆగ్నేయాసియా దేశాల్లో ఇటవల కేసులు పెరుగుతున్నాయి. మే మాసం తొలి రోజుల్లో సింగపూర్‌లో దాదాపు 30శాతం మేర ఇన్ఫెక్షన్లు పెరిగాయి. అయితే, భారత్‌లో మాత్రం కొవిడ్ వ్యాప్తి ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి పరిమితమైనట్లు కనబడుతోంది. దేశంలో ప్రస్తుతం ఉన్న క్రియాశీల కేసుల్లో ఒక్క కేరళలోనే దాదాపు 43శాతం ఉండగా.. మహారాష్ట్ర 21శాతంతో రెండో స్థానంలో, దిల్లీ, గుజరాత్ , తమిళనాడు వరుసగా 10, 8, 7శాతాలతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే, ప్రపంచంలో కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతుండటంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అప్రమత్తమైంది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వేరియంట్‌లలో ఏదీ ఆందోళనకరమని నిర్ధారణ కాలేదు. దేశంలో తాజా పరిణామాల నేపథ్యంలో కొవిడ్ వ్యాప్తిని కట్టడి చేసేందు వైరస్ లక్షణాలు ఉన్నవారిని గుర్తించేందుకు టెస్టులు పెంచాలని ఆరోగ్యశాఖ సూచిస్తోంది. అలాగే, 60 ఏళ్లు పైబడిన వారు, ఇప్పటికే పలు అనారోగ్యాలతో బాధపడుతున్న వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య రంగ నిపుణులు సూచిస్తున్నారు. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, కొవిడ్ లక్షణాలు ఏవైనా కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లడం వంటి చర్యలు పాటించాలని కోరుతున్నారు.

# కళ్లెదుటే శత్రువున్నా వెరవని నారీమణి.. 'సిందూర్'కు సిసలైన అర్థం నేహా భండారి

**జమ్మూ:** కంటికి కన్పించేంత దూరంలో శత్రువు.. దాడుల రూపంలో ముంచుకొస్తున్న ముప్పు.. అలాంటి సమయంలో ప్రత్యర్థికి ఎదురొడ్డి పోరాడటం అంటే అంత సులువైన విషయం కాదు. కానీ, ఆమె ఎదురునిలవడమే గాక.. తన సైన్యంతో శత్రుమూకలను తరిమికొట్టింది. ఆమే అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి ఆపరేషన్ సిందూర్ వేళ ఆమె చూపిన ధైర్య సాహసాలు అసమానం. ఆ సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల్లో ఒక బోర్డర్ అవుట్‌పోస్ట్‌ను కమాండ్ చేసిన ఏకైక మహిళా బీఎస్ఎఫ్ అధికారి ఆమే కావడం విశేషం.

**ఎవరీ నేహా భండారి..?**


ఉత్తరాఖండ్‌కు చెందిన నేహా భండారి 2022లో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో చేరారు. ఈమెది సైనిక కుటుంబ నేపథ్యం. తాత ఆర్మీలో పనిచేయగా.. తండ్రి సీఆర్పీఎఫ్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. తల్లి కూడా ప్రస్తుతం సీఆర్పీఎఫ్ విభాగంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. వీరి కుటుంబం నుంచి సైన్యంలో చేరిన మూడో తరం వ్యక్తి ఈమె. ప్రస్తుతం జమ్మూలోని అఖ్నూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పోస్ట్‌లో అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

**150 మీటర్ల దూరంలో శత్రువు ఉన్నా..**

నేహా విధులు నిర్వర్తిస్తున్న పోస్ట్‌కు కేవలం 150 మీటర్ల దూరంలోనే పాకిస్థానీ పోస్టు ఉంది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత నుంచే ఈ సరిహద్దుల్లో అలజడి వాతావరణం కొనసాగిన సంగతి తెలిసిందే. ఇక, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ రేంజర్లు మన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని కాల్పులకు పాల్పడ్డారు. వాటిని నేహా నేతృత్వంలోని బృందం సమర్థంగా ఎదుర్కొంది. మరో ఆరుగురు మహిళా కానిస్టేబుళ్లతో కలిసి శత్రు దాడిని ఆమె తిప్పికొట్టారు. "అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వర్తించినప్పటికీ.. చాలా గర్వంగా ఉంది. నా ఆధ్వర్యంలో మూడు పోస్టులు ఉన్నాయి. అక్కడి సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పాక్ దాడులను ఎదుర్కొన్నాం. శత్రు సైన్యం లొకేషన్లను టార్గెట్ చేసి అందుబాటులో ఉన్న ప్రతి ఆయుధంతో ప్రతిదాడి చేశాం. మా సిబ్బందిలో ప్రతి ఒక్కరూ ఏ మాత్రం వెరవకుండా నిలిచారు. ఎందుకంటే మేం పనిచేస్తున్నది దేశ ప్రజల రక్షణ కోసం" అని ఆమె పీటీఐతో మాట్లాడుతూ గర్వంగా తెలిపారు. "పురుష సిబ్బందితో పోలిస్తే మహిళలు ఏమాత్రం తక్కువ కాదని నిరూపించాం. నాతో పాటు 18-19 మహిళా బోర్డర్ గార్డులు ఉన్నారు. ఇందులో ఆరుగురు గన్ పొజిషన్లలో ఉంటూ శత్రు దాడిని నేరుగా ఎదుర్కొన్నారు. పాక్ వైపు నుంచి వస్తున్న డ్రోన్లు, మోర్టార్ షెల్స్‌ను మేమంతా సమర్థంగా కూల్చేశాం" అని నేహా వెల్లడించారు. వీరి బృందంపై బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్‌లోని మహిళా సిబ్బంది అద్వితీయ పాత్ర పోషించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లేందుకు వారికి అవకాశం ఉన్నప్పటికీ.. ఫార్వర్డ్ పోస్ట్‌లోనే ఉన్నారు. పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తించి శత్రువులకు గట్టిగా బుద్ధి చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్'కు అసలైన నిదర్శనంగా నిలిచారు" అని ఆయన ప్రశంసించారు.



## మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం



**ఇంఫాల్:** మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో కలిసి బుధవారం ఆయన ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం రాధేశ్యామ్ మీడియాతో మాట్లాడారు. మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్‌లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు. ఈ విషయాన్ని గవర్నర్‌కు తెలియజేసేందుకు 10 మంది ఇక్కడికి వచ్చాం. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం అధిష్టానం చేతుల్లోనే ఉంది" అని స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదిరిందా? అనే ప్రశ్నకు రాధేశ్యామ్ సమాధానం దాటవేశారు. 2023 మేలో మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలతో హింసాత్మక పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు 20 నెలలపాటు అవి కొనసాగాయి. ఈ అల్లర్లలో 250 మంది మరణించగా.. వేల మంది మణిపూర్ నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన సీఎం పదవికి రాజీనామా చేశారు. అయితే.. సీఎం అభ్యర్థిపై రాష్ట్ర పార్టీలో ఏకాభిప్రాయం రాని నేపథ్యంలో రాష్ట్రపతి పాలన వైపే కేంద్రం మొగ్గుచూపింది. దీంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. మణిపూర్ 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 32 సీట్లు నెగ్గింది. మొత్తం 60 సీట్లకుగానూ బార్డర్ మెజారిటీ దక్కించుకున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. అయితే హింస కారణంగా సీఎం రాజీనామాతో.. రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది.

## 14 పంటలకు ఎంఎస్‌పీ పెంపు..



**దిల్లీ:** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లుతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది.

**ఏ పంటకు ఎంఎస్‌పీ ఎంత పెంచారంటే..**

వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధర కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్- ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328బీ సజ్జలు రూ.150బీ రాగులు రూ.596బీ మొక్కజొన్న రూ.175బీ కందిపప్పు రూ.450బీ పెసర రూ.86బీ మినుములు రూ.400బీ వేరుశెనగ రూ.480బీ పొద్దుతిరుగుడు రూ.441బీ సోయాబీన్ రూ.436బీ కుసుమలు రూ.579బీ వలిశలు (గడ్డినువ్వులు) రూ.820బీ పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

## పాపం కమల్ హాసన్.. సిద్ధరామయ్య సెటైర్లు



**బెంగళూరు:** కన్నడ భాష తమిళం నుంచే పుట్టిందన్న ప్రముఖ నటుడు కమల్ హాసన్ వ్యాఖ్యలపై కన్నడనాట తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అన్నాయి. ఈ క్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కమల్ కామెంట్‌పై స్పందించారు. కన్నడ భాషకు ఎంతో చరిత్ర ఉంది. పాపం కమల్ హాసన్‌కు ఆ విషయం తెలియకపోయి ఉండొచ్చు అంటూ సిద్ధరామయ్య అన్నారు. మరోవైపు కర్ణాటక బీజేపీ చీఫ్ విజయేంద్ర యడియూరప్ప సైతం కమల్ వ్యాఖ్యపై మండిపడ్డారు. "మాతృభాషను ప్రేమించడం మంచిదే అయినా.. ఇతర భాషలను అవమానించడం సరైంది కాదని అన్నారాయన. ఇది కన్నడ ప్రజలను మాత్రమే కాదు.. శివరాజ్ కుమార్ లాంటి అగ్రనటుడిని కూడా అవమానించడమే. కన్నడ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించిన కమల్ తక్షణమే క్షమాపణలు చెప్పాలి" అని విజయేంద్ర డిమాండ్ చేశారాయన. చెన్నైలో జరిగిన థగ్ లైఫ్ చిత్ర ఈవెంట్‌లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్‌ను ఉద్దేశిస్తూ "మీ భాష(కన్నడ) కూడా తమిళం నుంచే పుట్టింది' అని అన్నారు. ఈ కామెంట్‌పై ఇటు రాజకీయంగా, అటు సోషల్ మీడియాలోనూ కమల్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కన్నడ పరిరక్షణ సంస్థ కర్ణాటక రక్షణ వేదిక కమల్ వ్యాఖ్యలపై భగ్గుమంది. క్షమాపణలు చెప్పకపోతే సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరించింది. మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్, శింబు, త్రిష, అభిరామి లీడ్ రోల్స్‌లో నటించిన థగ్ లైఫ్ సినిమా జూన్ 5వ తేదీన విడుదల కావాల్సి ఉంది.

మా బలం - సామాన్యుడి బలం RNI No: APTEL/2020/13906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన

-మొదటిపేజీ తరువాయి

ఈరోజు చంద్రబాబు అన్యాయాలు చేస్తున్నారు. దీనికి వడ్డీ సహా చెల్లిస్తాం. అప్పుడే మరోసారి ఇలాంటి తప్పులు చేయడానికి భయపడతారు" అని జగన్ అన్నారు.

చంద్రబాబు.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికొదిలేశారు. 143 హామీలను పూర్తిగా పక్కనపెట్టారు. చిన్నహామీ అయిన ఉచిత బస్సుకోసం కూడా ప్రజలు ఎదురుచూస్తున్నారు. గ్యాస్ సిలెండర్లు కూడా సరిగ్గా ఇవ్వలేకపోయారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువులు అటకెక్కాయి. సీబీఎస్ఈ, టోఫెల్, నాడు-నేడు, పిల్లలకు ట్యాబులు అన్నీ ఆగిపోయాయి. మా హయాంలో ప్రతి మూడు నెలలకూ ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చేవాళ్లం. కూటమి ప్రభుత్వంలో అమ్మ ఒడికి పంగనామాలు పెట్టారు. ఫీజు రియింబర్స్‌మెంట్, వసతి దీవెన లేదు. చదివించలేక పిల్లలను పనులకు పంపే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఆరోగ్య శ్రీనికూడా పూర్తిగా నిర్వీర్యం చేశారు. పేషెంట్లకు ఆరోగ్య శ్రీ అందని పరిస్థితి నెలకొంది. పేదలు వైద్యంకోసం అప్పులు పాలు అవుతున్నారు. చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఏడాది కాలంగా రైతు భరోసా లేదు. ధాన్యం సహా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడంలేదు. ధాన్యానికి కనీస మద్దతు ధరే కాదు, జీఎల్టీ రూపంలో ప్రతి ఎకరాకు రూ.10వేలు అదనంగా రైతుకు వచ్చేది. మిరప, పత్తి, చీనీ, టమోటో.. పొగాకు.. ఇలా ఏ పంట తీసుకున్నా రైతులకు ధరలు రాడంలేదు. రైతు బతుకు దళారీ పాలయ్యింది:ఏడాది కాలంలో ఒక్క ఉద్యోగంకూడా ఇవ్వలేకపోయారు. ఉన్న ఉద్యోగాలూ పీకేస్తున్నారు. 2.6 లక్షల మంది వాలంటీర్లు, 15వేల మంది బెవరేజెస్ కార్పొరేషన్లు, రేషన్ వాహనాల మీద ఆధారపడ్డ 20వేల మంది ఇలా మొత్తంగా 3లక్షల ఉద్యోగాలను తీసేశారు. మన పాలనలో ఉద్యోగస్తుల్లో చంద్రబాబు విషం నింపారు. ఇప్పుడు ఒక్కరికీ ఐఆర్ ఇచ్చిన పాపాన పోలేదు, పీఆర్సీ లేదు. మూడు డీఏలు పెండింగ్, బకాయిలు పెండింగ్. చంద్రబాబును ఎందుకు తెచ్చుకున్నామని ఉద్యోగులు తలపట్టుకుంటున్నారు. ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, రాజధాని పనులు.. లిక్కర్ ఇలా దేన్నీ వదలకుండా దోచేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో మనం రూ.2.73లక్షల కోట్లు డీబీటీ చేశాం. జగన్ చేశాడు, ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడు. మరణం తర్వాత ప్రతి ఇంట్లో నేను బతికే ఉండాలని ఆశపడ్డాను. అందుకే నేను ఇచ్చిన మాట నిలబెట్టుకోగలిగాను. కానీ చంద్రబాబు బటన్ నొక్కడంలేదు, దోచేసుకోవడం, దోచేసినది పంచేసుకోవడం చేస్తున్నాడు. రాష్ట్రానికి వచ్చిన ఆదాయాలు కూడా తగ్గిపోయాయి. దేశం మొత్తం 11 శాతం పెరిగితే.. మనకు 3శాతం పెరిగాయి. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు టీడీపీకి చెందిన గజ దొంగల ముఠా జేబుల్లోకి పోతోంది" అని జగన్ అన్నారు.

రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్ట్‌లు ఇద్దాం: వైఎస్ జగన్

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని, తప్పుడు కేసులు పెట్టడంతో పాటు దొంగ సాక్ష్యాలూ సృష్టిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భేటీలో.. వైఎస్సార్‌సీపీ నేతలపై కొనసాగుతున్న కక్ష సాధింపు రాజకీయాలను ప్రస్తావిస్తూనే కూటమి కనుసన్నల్లో పని చేస్తున్న అధికారులకు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. పల్నాడులో టీడీపీలో రెండు వర్గాల మధ్య ఆధిపత్యపోరులో హత్యలు జరిగాయి. హత్యకు ఉపయోగించిన వాహనం ఎవ్వరిదో తెలుసు, చంపిన వాళ్లు ఎవ్వరో తెలుసు. టీడీపీలో గ్రూపుల తగాదాలే దీనికి కారణమని స్వయంగా ఎస్పీ చెప్పారు. ఇప్పుడు మన పార్టీ ఇన్‌ఛార్జి పిన్నెల్లిమీద కేసులు పెట్టారు.

ఇల్లీగల్ మైనింగ్ లేదని అధికారులు రిపోర్టు ఇస్తే.. తప్పుడు కేసు, తప్పుడు సెక్షన్లు పెట్టి మాజీ మంత్రిని కాకాణిని అరెస్టు చేశారు. టీడీపీ కార్యాలయంపై ఘటన విషయంలో ఇప్పుడు ఆర్కేమీద కేసు పెడుతున్నారు. ఈ మధ్యకాలంలో అనేక దారుణాలు కూడా వెలుగు చూస్తున్నాయి. చట్టం, రాజ్యాంగం ఉల్లంఘనకు గురవుతోంది అని అన్నారాయన.

రిటర్న్ గిఫ్ట్ తప్పదు

ఈ సారి 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కాదు, కార్యకర్తలకూ ప్రాధాన్యత ఉంటుంది. కార్యకర్తల బాగోగులను చూసుకుంటాం. కార్యకర్తలకు జరిగిన ప్రతి కష్టం, ప్రతి అన్యాయాన్ని గమనిస్తున్నాం. అన్యాయం ఎవరు చేసినా.. మీకు ఇష్టం వచ్చిన పుస్తకంలో రాసుకోండి. మనం వచ్చిన తర్వాత కచ్చితంగా వడ్డీ సమా రిటర్న్ గిఫ్ట్‌లు ఇస్తాం. చేసినవాళ్లే కాదు, వీళ్లతో కుట్రలు పన్నుతూ చేయించనవారికూడా సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్డ్ అయినా సరే చట్టం ముందు నిలబెడతాం. అన్యాయాలు చేయడానిక వీరికి యూనిఫాం ఇవ్వలేదు. న్యాయంగా, ధర్మంగా విధులు చేయడానికి వీరికి యూనిఫాం ఇచ్చింది" అని జగన్ అన్నారు.

చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన: వైఎస్ జగన్

ప్రజలకు మనం చేసిన మంచి ఎక్కడకూ పోలేదని, కానీ కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి(%ూ ఱుస్ర్ఘుఱ వీశీష్ఘుఱ =వ఺఺ఎం%) అన్నారు. బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీ అయిన ఆయన.. కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో మీ అందరికీ తెలిసిందే. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మన హయాంలో.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టుగా చేశాం. 99శాతం హామీలను అమలు చేశాం. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశాం.కానీ, చంద్రబాబుది(%జష్ఘుఅనతీఘుఎబ%) దౌర్భాగ్యపు పాలన. తాను ప్రానిధ్యం వహిస్తున్న కుప్పం నుంచే చంద్రబాబు అరాచకాలను ప్రోత్సహించాడు. ఇలాంటి పరిస్థితుల్లో మన పార్టీల్లో చిన్న చిన్న పదవుల్లో ఉన్నవారు చంద్రబాబు కుట్రలకు తలొగ్గక విలువలు చాటారు. అందుకు మీ అందరికీ హ్యాట్సాఫ్ చెప్తున్నా.ప్రజలకు మనం చేసిన మంచి ఎక్కడకూ పోలేదు. చంద్రబాబు పాలనకు, మన పాలనకు తేడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు మంచి చేశామన్న తృప్తి మనకు ఉంది. వైఎస్సార్‌సీపీ(%ూ=జూ%)కి చెందిన ఏ కార్యకర్త అయినా, ఏ నాయకుడు అయినా రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి పలానా వైఎస్సార్‌సీపీ వాళ్లం అని చెప్పే ధైర్యం ఉంది. రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా?. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారు" అని జగన్ అన్నారు.

# మహానాడులో అంతా చినబాబుదే

**కడప :** కడప మహానాడులో నారా లోకేశ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. మహానాడు వేదికగా ఆరు శాసనాలను ప్రకటించారు. నారా లోకేశ్ ప్రసంగం కూడా కార్యకర్తలే తనకు అధినేతలు ఆయన చెప్పుకొచ్చారు. భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకే పెద్దపీట వేస్తుందని కూడా మహానాడు వేదికగా లోకేశ్ హామీ ఇచ్చారు. కార్యకర్తలు నేతలపైన ఆధారపడవద్దని జనంలోకి వెళ్లాలని, అప్పుడే వెతుక్కుంటూ తెలుగుదేశం పార్టీ మీ వెంట వస్తుందని నారా లోకేశ్ అసలు సీక్రెట్ చెప్పుకొచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి తమ పార్టీ ఎప్పుడూ పాటుపడుతూనే ఉంటుందని, అందుకే దేశంలో ఏ పార్టీకి లేనంతగా కోటి సభ్యత్వాలు ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నాయని లోకేశ్ అన్నారు.. ఇక నారా లోకేశ్ ఈ మహనాడులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికవుతారన్న ప్రచారం ఊపందుకోవడంతో ఉన్నత స్థాయిలో ఉన్న నేతల నుంచి దిగువ స్థాయి నేతల వరకూ నారా లోకేశ్ దృష్టిలో పడటానికి ప్రయత్నించేందుకు ఎక్కువ పాటుపడుతున్నట్లు కనిపించింది. నారా లోకేశ్ ప్రసంగానికి మంచి రెస్పాన్స్ రావడం బట్టి లోకేశ్ నాయకత్వాన్ని తాము సమర్థిస్తున్నామని చప్పట్లతో చెప్పకనే నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు చెప్పేశారు. ప్రధానంగా తనకు పుంగనూరులో అంజిరెడ్డి తాత, మంజుల అక్క, పల్నాడులో తోట చంద్రయ్య తనకు స్పూర్తి అంటూ చెప్పుకొచ్చిన లోకేశ్ వారిని ఆదర్శంగా తీసుకుని తాను ముందుకు వెళతానని కూడా చెప్పుకొచ్చి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు... నారా లోకేశ్ కు ఈ మహానాడు ఎంతో ప్రత్యేకం. ఇప్పటి వరకూ ఎన్ని మహానాడులు జరిగినప్పటికీ గత మహానాడులో పార్టీ అధికారంలో లేదు. అయినా లోకేశ్ అప్పుడు తన ప్రసంగంతో కొంత కార్యకర్తల్లో ఉత్సాహం నింపినా, కడప జిల్లాలో జరిగే మహానాడు మాత్రం తనలోని నాయకుడిని కార్యకర్తలకు చూపించిన తర్వాత మాత్రమే ఆయన లీడర్ గా ఎదిగానని చెప్పుకోవడానికి ఏమాత్రం సంకోచించలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన మంగళగిరి నుంచి మాత్రమే పోటీ చేసి తిరిగి గెలవడంతో పాటు యువగళం పాదయాత్రతో కార్యకర్తలను, నేతలను ఏకం చేయడంలో లోకేశ్ సక్సెస్ అయిన తీరు కూడా పార్టీలో ఆయన ఎదుగుదలకు కారణమయిందని చెప్పాలి. అందుకే లోకేశ్ వెనక ఎవరు ఉన్నారన్నది పక్కన పెడితే ఆయన ఆలోచనలు, తీసుకునే నిర్ణయాలు, అందుబాటులో ఉండే సమయం వంటివి అదనపు బలాలుగా మారాయని చెప్పకతప్పదు.

పదవులు తెచ్చే వేదిక

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వస్తాయి. తెలుగుదేశం పార్టీ స్థాపించి దాదాపు నాలుగు వసంతాలు కావడంతో అక్కడ పుట్టి.. పెరిగిన రాజకీయ నేతలు తర్వాత మంచి స్థానంలోకి వెళ్లారు. కొందరు ముఖ్యమంత్రులు కాగా, మరికొందరు కీలకమైన మంత్రి పదవులను దక్కించుకున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి వచ్చి బయటకు వెళ్లిన వారు ఇతర పార్టీల్లో చేరి మంత్రులుగా చేరిన వారు అధికంగా కనిపించే వారు. కానీ ఇప్పుడు మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వాళ్లే మంత్రులు, ముఖ్యమంత్రులుగా అధికంగా ఉండటం కనిపిస్తుంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న వాళ్లు వివిధ కారణాలతో పార్టీ మారి ముఖ్యమంత్రులగానో, మంత్రులుగానో మారిపోయారు. తాజాగా మహానాడు కడపలో జరుగుతున్న సమయంలో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ హయాం నుంచి మహానాడు ప్రారంభమయింది. నాడు మహానాడులో పాల్గొని తర్వాత రాజకీయాల్లో ఉన్నత స్థాయికి వెళ్లిన వారు, అమాత్యపదవులు అందుకున్న వారు ఎందరో ఉన్నారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ మంది పొలిటీషియన్స్ తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు దిద్దీ తర్వాత ఎదిగి బుగ్గకార్లు ఎక్కిన వారు అనేక మంది ఉన్నారు. మహానాడులో ఇది చర్చనీయాంశంగా మారింది. అతెందుకు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణకు ముఖ్యమంత్రులు అయిన ఇద్దరూ టీడీపీకి చెందిన వారే. కేసీఆర్, రేవంత్ రెడ్డి అక్కడి నుంచి వచ్చిన వారే. నాడు జరిగిన మహానాడులో వారు చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందుకే నేటి తరం రాజకీయ నేతలకు మహానాడుతో విడదీయరాని బంధం ఉంది. నాడు మహానాడు వేదికపై ఉన్న రోజా, అవంతి శ్రీనివాస్, కొడాలి నాని, విడదల రజిని వంటి వారు వైసీపీ హయాంలో మంత్రులయ్యారు. ఇక కేసీఆర్ పదేళ్లు పాటు అధికారంలో ఉన్నప్పుడు కేబినెట్ లో ఉన్న వారిలో ఎక్కువ మంది టీడీపీ నుంచి వచ్చిన వారే. గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస యాదవ్ వంటి వారు మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క వంటి వారు కూడా టీడీపీ నుంచి ఓనమాలు నేర్చుకుని వచ్చిన వారే. అందుకే టీడీపీ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా ఎదిగేందుకు వేదికగా మారిందని చెప్పాలి.

# కడప గడపలో పట్టు కోసం ప్లాన్

**కడప :** పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రమోట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు రంగం సిద్ధమైంది. కడప జిల్లాలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు మహానాడు నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కడప నగరం ఎటుచూసినా పసుపే కనిపిస్తోంది. 250 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మహానాడు నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే ఈసారి కడపలో మహానాడు నిర్వహణకు ఒక ప్రత్యేకత ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి కడపలో మహానాడును నిర్వహించడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. అయితే ఈ ఆలోచన చేసింది మాత్రం ఒకే ఒకరు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీద ఉన్న తెలుగుదేశం పార్టీకి చిరస్మరణీయమైన గుర్తుగా ప్రత్యర్థి అడ్డాలో మహానాడును నిర్వహిద్దామని యువనేత నారా లోకేష్ ప్రతిపాదన చేశారు. రాయలసీమ.. అందునా వైఎస్ కుటుంబ అడ్డా కావడంతో ఎన్నెన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ నారా లోకేష్ ప్రతిపాదనకు జై కొట్టింది టీడీపీ హై కమాండ్. లోకేష్ ప్రతిపాదనకు పార్టీ శ్రేణుల నుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. దాని ఫలితమే పసుపుమయమైన కడన నగరం. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రమోట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.నారా లోకేష్ ఒక నాయకుడే అని ఎద్దేవా చేసిన వారు ఉన్నారు. ఆయనకు అంత సీన్ లేదులే అని ఎగతాళి చేశారు. రాజకీయంగా పనికి రారంటూ ముద్ర వేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు .బాడీ షేమింగ్ పై మాట్లాడిన వారు ఉన్నారు. నారా లోకేష్ ను టార్గెట్ చేసుకోవడానికి వందలాది సోషల్ మీడియా సైన్యం.. అంతకు మించి నేతల గణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండేది. కానీ అన్నింటినీ అధిగమించారు. సవాళ్లను ఎదుర్కొన్నారు. తనను తాను నిరూపించుకున్నారు. సుదీర్ఘ కాలం పాదయాత్ర చేశారు. రాళ్లను పూలుగా మార్చుకొని నిలబడ్డారు. పోయిన చోటే వెతుక్కొని పోరాటం చేసి అనుకున్నది సాధించారు. అయితే 2014 నుంచి 2019 మధ్య లోకేష్ అలుపెరగకుండా శ్రమించారు. అన్నింటికీ మించి తెలుగుదేశం పార్టీని ఏకతాటిపైకి తేగలిగారు. పార్టీని కష్టకాలంలో తన పాదయాత్రతో నిలబెట్టారు. తండ్రి చంద్రబాబు అరెస్టుతో పార్టీని నిర్వీర్యం చేయాలన్న ప్రత్యర్థి అంచనాలను తారుమారు చేశారు. ఏకంగా ప్రత్యర్థి ఇలాకాలో టీడీపీ కూటమి విజయాన్ని శాసించారు. దానిని దశాబ్దాల కాలం సుస్థిరం చేసుకునేందుకే కడపలో మహానాడు నిర్వహించాలని ప్రతిపాదన చేశారు లోకేష్. దానికి పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో రెట్టింపు ఉత్సాహంతో ఇప్పుడు కడపలో మహానాడు మూడు రోజుల పాటు జరగనుంది.రాయలసీమ అంటే వైఎస్సార్ కాంగ్రెస్.. వైఎస్సార్ కాంగ్రెస్ అంటే రాయలసీమ అన్నట్టు పరిస్థితి ఉండేది. అంతలా ఉండేది ప్రాంతీయ అభిమానం. 2014 ఎన్నికల్లో రాయలసీమలో వైఎస్సార్ కాంగ్రెస్ దే పైచేయి. టీడీపీ కంటే వైసీపీ ఎక్కువ స్థానాలు సాధించింది. 2019లో అయితే వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి నందమూరి బాలక్రిష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ మాత్రమే గెలిచారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాయలసీమపై ఫోకస్ పెంచారు లోకేష్. తన సుదీర్ఘ పాదయాత్రను కుప్పం నుంచి ప్రారంభించారు. దారిపొడవునా వైసీపీ ప్రభుత్వంతో పాటు శ్రేణుల నుంచి అభ్యంతరాలు, ప్రతిఘటనలు ఎదురైనా బలంగా నిలబడ్డారు. వివాద రహితంగా, గాంధేయవాదంతో తాను పాదయాత్రను పూర్తిచేశారు. ప్రజలతో మమేకమయ్యారు. పాదయాత్రకు ఎదురైన అడ్డంకులను ప్రజలకు కళ్లకు కట్టినట్టు చూపించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే రాయలసీమ స్వరూపమే మారిపోతుందని హామీ ఇచ్చారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో రాయలసీమకే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు.

## నా బలం, బలగం తెదేపా

-మొదటిపేజీ తరువాయి

చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. తప్పు చేసినవారి పట్ల చండశాసనుడిలా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని ఫైర్ అయ్యారు. రాయలసీమను ఎడారి కానివ్వమని, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు.

**బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం..**

బనకచర్ల వరకు నీరు తేవాలన్నదే తమ లక్ష్యమన్నారు. నదుల అనుసంధానం పూర్తి చేస్తామని, నదీ జలాల వినియోగంలో ఏపీ చివరి రాష్ట్రమని, నదుల అనుసంధానంతో తెలంగాణకూ లాభమేనని చంద్రబాబు వివరించారు. ఈ అంశంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదని, సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తప్పేంటి? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు వంటివి అని చంద్రబాబు పేర్కొన్నారు.

**చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలు..**

175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి.. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం
రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తాం
జాతీయ రహదారులకు రూ.1.2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం
రాష్ట్రంలో 24వేల కిలోమీటర్ల మేర గ్రామాల్లో రోడ్లు వేశాం
రాబోయే రోజుల్లో ఉండేది ఒకే ఇజం.. అదే టూరిజం. పర్యాటకం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు
గండికోటలో ఏడాదిలో కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తాం
తల్లికి వందనం ఇచ్చి ఆడబిడ్డల రుణం తీర్చుకుంటా
ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
వంట గ్యాస్ డబ్బులు నాలుగు నెలలకోసారి ఖాతాల్లో జమ
రూ.9వేల కోట్లతో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం. 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం
కడప స్టీల్ ప్లాంట్ ద్వారా 3వేల మందికి ఉపాధి అవకాశాలు

## అంతిమ లబ్ధిదారునికి నగదు ఎలా చేరవేశారు?

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. ఇద్దరు ఈడీ అధికారులు ఏడు గంటల పాటు రాజ్ కెసిరెడ్డి ద్వారా మద్యం కుంభకోణం నగదు లావాదేవీలు రాబట్టారు. సుమారు 100 ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో నెట్ వర్క్ ద్వారా కమీషన్ రూపంలో వసూలు చేసిన నగదు ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ఏ రంగాల్లో ఎంతెంత ఇన్వెస్ట్ చేశారు? ఎన్ని బ్యాంక్ ఖాతాలు వినియోగించారు? ఏ విధంగా నగదును అక్రమ రవాణా చేశారు? మద్యం కుంభకోణంలో వచ్చిన నగదుతో ఎక్కడెక్కడ ఆస్తులు కొనుగోలు చేశారు? అంతిమ లబ్ధిదారునికి నగదును ఎలా చేరవేశారు? అనే విషయాలకు సంబంధించి ప్రశ్నలను సంధించి రాజ్ కెసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మద్యం స్కామ్‌లో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు చేసింది.

## తూర్పుగోదావరి జనసేనకు ఇచ్చేశారా...

**రాజమండ్రి :** తూర్పుగోదావరి జిల్లా కాపు సామాజికవర్గం నేతలు టీడీపీలో ఉంటే వారికి భవిష్యత్ లోనూ పదవులు కష్టమేనా? అంటే అవుననే అనిపిస్తుంది. ఎందుకంటే తూర్పు గోదావరి జిల్లాలో కాపు సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలకు ఈసారి కేబినెట్ లో స్థానం దక్కలేదు. కాపులు అంటే జనసేన అని ముద్రపడిపోయింది. దీంతో గత కొన్ని దశాబ్దాలుగా టీడీపీ కోసం పనిచేస్తున్న కాపు నేతలు ఈసారి పదవులు లేకుండా పోవడానికి జనసేన కారణమని చెప్పక తప్పదు. ఎందుకంటే మంత్రివర్గం కూర్పులో కాపు సామాజికవర్గానికి చెందిన ముగ్గురికి పదవులు లభించాయి. అందులో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నిమ్మల రామానాయుడు, నెల్లూరుకు చెందిన నారాయణ, శ్రీకాకుళం జిల్లాకు చెందిన అచ్చెన్నాయుడులకు మాత్రమే దక్కాయి. వాసంశెట్టి సుభాష్ కు లభించినా శెట్టి బలిజ కావడంతో కాపులు పరిగణనలోకి తీసుకోరు తూర్పు గోదావరి జిల్లా టీడీపీలో సీనియర్ నేతలు లేరంటే లేరని కాదు. చాలా మంది ఉన్నారు. నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వేగేళ్ల జోగేశ్వరరావు వంటి వారు ఉన్నప్పటికీ వారికి మంత్రి పదవులు దక్కలేదు. జనసేనకు చెందిన పవన్ కల్యాణ్, కందుల దుర్గేష్ వంటి వారికి పదవులు లభించడంతో ఇక టీడీపీలో కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకు మంత్రి పదవులు ఇవ్వలేకపోయారు. ఇక నామినేటెడ్ పదవుల విషయంలోనూ తూర్పు గోదావరి జిల్లాలో జనసేనలో ఉన్న కాపు నేతలకే ప్రాధాన్యత దక్కుతుండటంతో కొంత టీడీపీ నేతల్లో అసహనం వ్యక్తమవుతుంది. టీడీపీలో కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం తమకు పదవులు రావని నేతలు డిసైడ్ అయ్యారు. ఒకరకంగా చెప్పాలంటే తూర్పు గోదావరి జిల్లాను జనసేనకు రాసిచ్చినట్లే కనపడుతుందని ఒక టీడీపీ సీనియర్ నేత వ్యాఖ్యానించారంటే పరిస్థితికి అద్దం పడుతుంది. పవన్ కల్యాణ్ సూచించిన వారికే తూర్పు గోదావరి జిల్లాలో నామినేటెడ్ పదవుల నుంచి అన్ని రకాల పదవులు లభిస్తుండటంతో ఇక అటు వైపు చూడటం కూడా వృధా అని నేతలు భావించే పరిస్థితికి వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తూర్పు గోదావరి జిల్లాలో ప్రభావితం చేయగలనేత పవన్ కల్యాణ్ అని భావించి జనసేనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లాలోని టీడీపీ నేతలు సైకిల్ ఎక్కి రాజకీయంగా ప్రయాణించడం కంటే గాజు గ్లాసు పట్టుకోవడం మంచిదన్న నిర్ణయానికి వచ్చారు. ఒకప్పుడు కంచుకోటగా... తూర్పు గోదావరి జిల్లా అంటే ఒకప్పుడు టీడీపీకి కంచుకోట. బలమైన ఓటు బ్యాంకు కూడా ఉంది. కేవలం కాపు సామాజికవర్గమే కాకుండా ఆ జిల్లాలో ఉన్న బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గం నుంచి కూడా ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీకి అండగా నిలిచింది. అలాంటి చోట గత ఏడాది కాలం నుంచి టీడీపీ నేతల్లోనూ క్యాడర్ లోనూ నిరాశ నిస్పృహలు అలుముకున్నాయి. కొందరు నేతలు బహిరంగంగానే బయటపడుతున్నప్పటికీ మరికొందరు మాత్రం లోలోపల మదనపడుతున్నారు. అధికారంలో ఉండేందుకు ఇంకా నాలుగేళ్లు సమయం ఉండటంతో వేచి చూద్దామని ధోరణిలో మరికొందరు నేతలున్నారు. అందుకే తమ రాజకీయ భవిష్యత్ ను గోదారిలో కలపవద్దంటూ పార్టీ నేతలు అధినాయకత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

## టీడీపీ టచ్‌లోకి మరో ఎంపీ

**విజయవాడ :** వైసీపీ నుంచి ఒక్కొక్క నేత పార్టీని వీడి వెళ్లిపోతున్నారు. ముఖ్యమైన నేతలు ఇప్పటికే పార్టీని వదిలివెళ్లిపోవడంతో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఆ ప్రభావం పడిందనే చెప్పాలి. అదే సమయంలో జగన్ వ్యవహార శైలిని నచ్చని మరికొందరు కూడా పార్టీని వీడి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. త్వరలోనే ఒక ముఖ్యనేత కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేత పార్టీకి త్వరలోనే గుడ్ బై చెప్పనున్నారని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. టీడీపీ నేతల ప్రలోభాల వల్ల కావచ్చు. లేదా జగన్ వ్యవహార శైలి ఇక మారదని భావించి పార్టీని వీడటమే మంచిదన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలిసింది. వైసీపీని ఇప్పటికే మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, అవంతి శ్రీనివాస్ లతో పాటు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య కూడా పార్టీని వీడారు. దీంతో పాటు విజయసాయిరెడ్డి కూడా పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు. ఇక ఇదే సమయంలో మోపిదేవి వెంకటరమణ నమ్మకమైన నేతగా ఉన్న ఆయన కూడా పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యులు నలుగురు రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇక ఎవరూ రాజీనామా చేసే అవకాశం లేదని చెబుతున్నారు. కానీ వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన వారిపై వరస కేసులు నమోదు అవుతుండటంతో పార్టీని వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. జగన్ ను మానసికంగా దెబ్బకొట్టాలంటే వైసీపీ నుంచి అవసరం లేకపోయినా పార్టీలో తీసుకునేందుకు టీడీపీ సిద్ధమయింది. ఇందులో భాగంగా మరొక రాజ్యసభ సభ్యుడికి గాలం వేసినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజ్యసభ పదవి పొందిన వారిలో ఒకరితో టీడీపీ నేతలు టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. ప్రస్తుతం వైసీపీలో ఏడుగురు రాజ్యసభ సభ్యులున్నారు. వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరంజన్ రెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీలు ఉన్నారు. వీరిలో వైవీసుబ్బారెడ్డి జగన్ కు బాబాయి కావడంతో ఆయన బయటకు వెవెళ్లే అవకాశంలేదు. ఆయనకు జగన్ కీలక బాధ్యతలను పార్టీలో అప్పగించే అవకాశాలున్నాయి. ఒక పిల్లి సుభాష్ చంద్రబోస్ జగన్ కు నమ్మకంగా ఉంటున్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# మహిళల ఆరోగ్యం, హక్కుల కోసం అవగాహన పెంచుకోవాలి

## అంతర్జాతీయ మహిళా ఆరోగ్య దినోత్సవం.

### డా.పి.రీనా భారతి,వెంగళరావు నగర్ యు.హెచ్.సి వైద్యాధికాణి.

నెల్లూరు స్వర్ణ సాగరం మే28

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వెంగళరావు నగర్ యు.హెచ్.సి, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పి.ఎం.పి అసోసియేషన్) ఆధ్వర్యంలో వెంగళరావునగర్ యు.హెచ్.సి సమావేశ మందిరము నందు బుధవారం, అంతర్జాతీయ మహిళా ఆరోగ్య దినోత్సవం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్.పి.రీనా భారతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా ఆరోగ్య దినోత్సవం మే 28న జరుపుకుంటారని, ఇది ప్రపంచవ్యాప్తంగా మహిళల ఆరోగ్యం మరియు హక్కుల కోసం అవగాహన కల్పించడానికి, లింగ అసమానతలు తొలగించడానికి, వారి శ్రేయస్సు కోసం ఒక ముఖ్యమైన కార్యక్రమంగా నిర్వహిస్తున్నామన్నారు. అంతర్జాతీయ మహిళా ఆరోగ్య దినోత్సవం 2025 యొక్క థీమ్ "మహిళల ఆరోగ్యం మరియు హక్కుల కోసం చర్యలను వేగవంతం చేయండి" అనే లక్ష్యంతో పనిచేస్తుందని, ఈరోజు అంతర్జాతీయ మహిళా ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రం పరిధి లోని మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి రొమ్ము మరియు సర్వైకల్ క్యాన్సర్, గుండె సంబంధిత జబ్బులపై అవగాహన కల్పించడమైనది. మహిళల్లో వచ్చే ఆరోగ్య సమస్యలతో పాటు మెడిటేషన్, యోగ యొక్క ఆవశ్యకతను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, షేక్ సత్తార్, గోరంట్ల శేషయ్య, ఆశా వాలంటీర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 29 నుంచి జిల్లా వ్యాప్తంగా వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

## సమన్వయకర్త డాక్టర్ లలితా శివజ్యోతి

నెల్లూరు స్వర్ణసాగరం మే 28



ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం వారు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పిలుపు మేరకు ఈ నెల 29 నుంచి జూన్ 12వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు. సమన్వయకర్త డాక్టర్ లలితా శివజ్యోతి తెలిపారు నెల్లూరు కృషి విజ్ఞాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు వివిధ పంటలలో ఖరీఫ్ సాగుకు కావాల్సిన తగు సూచనలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు ఇతర సంబంధిత విషయాలపై మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతుల సందేహాలను నివృత్తి చేస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, కెవికె శాస్త్రవేత్తలు మూడు బృందాలుగా ఏర్పడి ఒక రోజు మండలాలవారీగా మూడు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న డాక్టర్. జి .లలిత శివజ్యోతి తెలియజేశారు. ఈ యాత్రలో భాగంగా రైతులు శాస్త్రవేత్తలు రైతులు ముఖాముఖి కార్యక్రమాలు, శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు ప్రతిరోజు మూడు గ్రామాలను సందర్శించి రైతులతో నేరుగా సంభాషించి మరియు వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం నూతన వ్యవసాయ యాంత్రికరణ గురించి అవగాహన కల్పించి వారి సందేహాలు సలహాలు నివృత్తి చేస్తారు. రాబోయే ఖరీఫ్ రీఫ్ సీజన్ కి అనువైన పంటలు,అధిక దిగుబడి నిచ్చే రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై, వ్యవసాయ యాంత్రీకరణమై అవగాహన కల్పించడం జరుగుతుంది. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా 2000 శాస్త్రవేత్తల బృందాలు 1.5 కోట్ల మంది రైతులను ప్రత్యక్షంగా పరోక్షంగా చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ డ్రోన్ల ప్రదర్శన, పంటల వైవిధ్యత, వ్యవసాయ పథకాలు భూసార పరీక్ష పత్రాల వినియోగం పై, క్షేత్రస్థాయి రైతులు ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుంది కావున రైతులందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు



స్వర్ణ సాగరం కె వి బి పురం:

తెలుగు జాతి గర్వించదగ్గ మహా నేత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కేవిబి పురం మండల రెవెన్యూ కార్యాలయం మరియు మండల అభివృద్ధి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ ఆధ్వర్యంలో అధికారులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన తెలుగుబిడ్డ, కిలో రెండు రూపాయలు కేజి బియ్యం ,జనత వస్త్రాలు కోత్త, ఇంటి నిర్మాణం ,తెలుగుగంగ కాలువ ఎన్నో పథకాలు తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా శుభాకాంక్షలు

తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు తిరపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి యం ఆర్ ఓ మునిరత్నం యం పి డీ ఓ మాలతి ,ఏ పీ యం,ఏ పి ఓ వి ఆర్ ఓ లుతిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి జనసేన పార్టీ నాయకులు చిరంజీవి,సతీష్,విజయ్,రాజేష్,సందీప్,సింసన్ బిసి సెల్ అధ్యక్షులు రామచంద్రయ్య, రాయపేడు సర్పంచ్ బాలాజీ, మాజ సర్పంచ్ వెంకటేష్ మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ సంధ్యామునిక్రిష్ణ, మునిక్రిష్ణయ్య, సురేష్ వర్మ, రమేష్ ,బాబ్జి ,వెంకటరెడ్డి, భాస్కర్ ,యువ నాయకులు బాలు ,అఖిల్ ,నాగరాజు, చిరంజీవి ,మునస్వామి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు రైతులు యువత పాల్గొన్నారు.

# మేకల వారి వివాహా వేడుకలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల నారాయణ

కనిగిరి స్వర్ణ సాగరం మే 28



వెలిగండ్ల మండలం మొగుళ్లూరుపల్లె గ్రామంలోమేకల గురవయ్య–ఆదేమ్మ కుమార్తే మేకల స్వాతి వివాహా వేడుకలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్,వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆవులతిరుపతిరెడ (ATR),వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం,నూనె బ్రహ్మయ్య,రాజశేఖర్,స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,తాతపూడి సురేష్ బాబు, గోబ్బిళ్ల శ్రీను,మేకల మాల్యాద్రి,తమ్మినేని శివరామిరెడ్డి,కర్నాటి ప్రభాకర్,శ్యామల సాంబిరెడ్డి, మల్లెల వెలుగొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా జిపి రామారావు



కనిగిరి స్వర్ణ సాగరం మే 28

ప్రజా పోరాటాల ద్వారా ప్రజల హక్కులను కాపాడేందుకు నిరంతరం సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు అన్నారు.బుధవారం ఏరువారిపల్లెలో జరిగిన కనిగిరి మండల 8వ మహాసభ జరిగింది.ఈ మహాసభలో కనిగిరి మండల సిపిఐ కార్యదర్శిగా రెండోసారి ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేస్తామని ప్రజల హక్కులు వారి అవసరాలు తీర్చేందుకు పేదల కొరకు పేదల అభివృద్ధి కొరకు పార్టీ నిరంతరం పనిచేస్తుందని వారు అన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో మతతత్వ కులతత్వ రాజకీయాలను పెట్టుబడిదారీ వర్గాలు నేడు దేశాన్ని వేలుతున్నాయని అన్నారు రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ అవసరమవుతుందని అందుకు సిపిఐ మొదటి స్థానంలో ఉంటుందని ఆయన అన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



తహశీల్దార్ పద్మావతి

స్వర్ణ సాగరం ఓజిలి మే 28:

దివంగత మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌమ ఎన్టీ రామారావు జయంతి వేడుకలను రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ పద్మావతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మా తెలుగు తల్లికి మల్లెపూల దండ పాటను సిబ్బంది పాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీ రామారావు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని తెలియజేశారు. ఎన్టీఆర్ సంక్షేమం అభివృద్ధికి పాటు పడుతూ ప్రజలను ఆర్థిక అభివృద్ధికి చేరువ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ మధుసూదన్ రాజు, సర్వేయర్ లక్ష్మీనారాయణ, వీఆర్వో, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కనిగిరి స్వర్ణ సాగరం మే 28



రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు పీసీ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నందమూరి తారకరామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించ్చారు. ఎంపీడీఓ ప్రభాకర శర్మ, డిప్యుటీ ఎంపీడీఓ రాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించ్చారు.ఈ కార్యక్రమం లో ఏపీఓ జహంగీరి భాషా ఏపీడి భాస్కర్ రావు NREGS మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ టి ఆర్ జయంతి



## నివాళులర్పించిన నేతలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 28

మాజీ ముఖ్యమంత్రి నందమూరితారక రామారావు జయంతి సందర్భంగా తోటపల్లి గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి కోవి.వెంకటేశ్వర రావు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల అభివృద్ధి అధికారి కోవి.వెంకటేశ్వర రావు కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు ఆయన చిత్రపటమునకు పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు ఆయన చిత్రపటమునకు పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

# ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేశారని ఫిర్యాదు చేసిన పట్టించుకోని విద్యుత్ అధికారులు..



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తి మండలంలోని కలవగుంట పంచాయతీ కోట హరిజనవాడలో 30 సంవత్సరాలుగా ఉన్న కరెంట్ ఫోల్ ను అక్కడ ఉన్న స్థానికులు మించల మధు, మించల ఢిల్లీ, మించల మనీ, పారి నరసింహులు, పారి చంద్ర, మరియు పారి పెంచలయ్య, కలిసి 22/ 5/ 2025వ తేదీన అనగా గురువారం నాడు మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్తును ఆఫ్ చేసి ఏ ఒక్క కరెంటు అధికారులు ప్రమేయం లేకుండా దౌర్జన్యంగా అక్కడ ఉన్న కరెంట్ పోల్ ను సమిటితోను, గొడ్డలితో., పగల కొట్టి కూలదోసి., ట్రాక్టర్ పెట్టి పెద్ద పెద్ద మోకలతో కరెంట్ ఫోల్ ను నేల మట్టం చేశారు. అక్కడ ఉన్న గ్రామస్తులు అయ్యా ఇది దేవుడు గుడికి వచ్చే విద్యుత్తు లైను దీనిని ఎందుకు ఈ విధంగా చేస్తున్నారని ప్రశ్నించగా కత్తులతో గొట్టెలతో వాళ్ళని బెదిరించడం జరిగింది. ఇదే విషయం శ్రీకాళహస్తి మండలం కరెంటు ఏడిఈ ., ఏఈ గారికి మరియు లైన్మెన్ కు తెలియజేయగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఒక గవర్నమెంట్ సంబంధించిన ఆస్తిని ధ్వంసం చేస్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న కరెంటు ఏఈ గారి యొక్క ప్రవర్తన అర్థం కావడం లేదు. గ్రామస్తులు బాధపడుతూ ఆ గుడికి వెంటనే కరెంట్ ఇప్పించవలసిందిగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నీ గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఇకపోతే పైన తెలిపిన వ్యక్తులపైన గతంలో కూడా ఎన్నో ఎర్రచందనం కేసులు కూడా ఉన్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. కావున పోలీసు వారు కూడా దీని మీద స్పందించి ఆ గ్రామంలో శాంతి నెలకొల్పుటకు తగిన చర్యలు తీసుకోగలరని కోరుకుంటున్నాను...

# చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలి



## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మే 28

చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం కనిగిరి పట్టణంలో సమస్య పరిష్కారంలో భాగంగా 20వ వార్డు ఇందిరా కాలనీలో అధికారులతో ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పర్యటించారు.అనంతరం ప్రజల యొక్క సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణంలో నీటి ఎద్దడికి తల్లెత్తుకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ సమస్య లేకుండా వీధిలైట్లు పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యంగా వహించకుండా పట్టణ ప్రజల సమస్యలను తెలుసుకొని అత్యంత త్వరగా బాధ్యతగా అధికారులు పరిష్కరించాలన్నారు.పట్టణ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి జవాబుదారీగా పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అరుణోదర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో నాయకులు, కార్యకర్తలకు వైఎస్ఆర్ సీపీ సముచిత స్థానం కల్పిస్తుంది



## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## పెద్దిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటరెడ్డి

స్వర్ణ సాగరం ఓజిలి మే 28:

రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ సముచితస్థానం కల్పిస్తుందని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని తిరుపతిలోని ఆయన నివాసంలో ఓజిలి మండలం భట్లకనుపూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడ్ల వెంకటరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. అధైర్య పడవద్దు మీ వెంట నేనున్నానంటూ మాజీ మంత్రి భరోసా ఇచ్చినట్లు వెంకట రెడ్డి తెలిపారు.

# నిర్వాసితులకు పరిహారం చెల్లించేలా చర్యలు



పెళ్లకూరు స్వర్ణసాగరం మే 28.

71 నెంబర్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ అభివృద్ధి కోసం చేపట్టిన భూసేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టినట్లు జెసి శుభం బన్సల్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పెళ్ళకూర రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ సమస్యలకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనుల కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం చెల్లించే విధంగా తగిన చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. అలాగే పెన్నేపల్లి గ్రామ సమీపంలో ఉన్న హై వోల్టేజ్ విద్యుత్తు స్తంభాల నిర్మాణం కోసం చోటు చేసుకున్న వివాదం తక్షణమే పరిష్కరించాలని ఆయన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# చీకూరుపల్లెలో అత్యంత వైభవంగా అర్జునుని తపస్సు కార్యక్రమం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 28

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం చీకూరుపల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ముందు బుధవారం జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా అర్జునుని తపస్సు కార్యక్రమం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అర్జున పాత్రధారుడు పాటలతో మెట్టు మెట్టు ఎక్కుతూ భక్తులను అలరించారు. పెళ్లయి బిడ్డలు పుట్టని మహిళలు తడి బట్టలతో తపస్సు మాను చుట్టూ ప్రదక్షిణలు చేసి సాష్టాంగ నమస్కారములు చేసి వరాలు కోరుకున్నారు. సమస్త మానవ్ పూర్తిగా ఎక్కిన అర్జునుడు భక్తులకు నిమ్మపండు బొరుగులు విభూది అరటి పండ్లుకు భక్తులు ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో చీకూరుపల్లి, కేజీ సత్రం, సిఆర్ కాలనీ, కల్లూరుపల్లి, కాటప్పగారి పల్లి, పామినివాండ్లఊరు తదితర చుట్టుపక్కల గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు

విడవలూరు, మే 28 స్వర్ణ సాగరం :



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 102వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ వెంకటరమణమ్మ, ఇ ఓ పి ఆర్ డి మస్తాన్ ఖాన్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ రేషన్ సరఫరా కొనసాగించాల్సిందే - ఇంచార్జి దద్దాల నారాయణ

## దేశం మెచ్చిన వ్యవస్థకు రాజకీయ కుట్రలతో మంగళం

## వైయస్ జగన్ కు మంచి పేరొస్తుంటే ఓర్వలేక పోతున్నారు

## పేదల సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

కనిగిరి స్వర్ణ సాగరం మే 28


పేదల సంక్షేమానికి మంగళం పాడే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోందని,ఇందులో భాగంగానే ప్రస్తుతం ఎండీయూ వాహనాలను తొలగిస్తోందని వైయస్ఆర్ సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ పేదల ఇంటికి రేషన్ వద్దు కానీ,

మద్యం మాత్రం ముద్దు అనే రీతిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ఏర్పాటు ద్వారా ఇంటింటికి డోర్ డెలివరీ చేస్తోందని నిప్పులు చెరిగారు.ఇంటివద్దకే రేషన్ పంపిణీఅదనపు వ్యయంగా చిత్రీకరిస్తుండటం దుర్మార్గమన్నారు.సరుకుల కోసం రేషన్ దుకాణాల దాక వెళ్లలేని పేదలు పడుతున్న అవస్థలు గమనించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని



అందుబాటులోకి తెచ్చారు.ప్రతి ఎండీయూ వాహనం ద్వారా 1000 నుంచి 2 వేల కార్డులకు రేషన్ సరుకుల పంపిణీ చేసేలా చర్యలు తీసుకొని ప్రతి నెల ఒకటి నుంచి 17వ తేది వరకూ వాహనాలు ఇంటింటికి తిరిగి రేషన్ అందిస్తూ వచ్చాయి.పేదలకు వైయస్ జగన్ చేసిన ప్రతి మంచినీ తుడిచేయాలని లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెపుతోందని, వైయస్ జగన్ కు మంచి పేరొస్తుంటే ఓర్వలేకపోతున్నారని అన్నారు.72 నెలల అగ్రిమెంట్ కాలంతో విధుల్లో చేరిన ఎండీయూ ఆపరేటర్లకు ఇంకా 18 నెలలు గడువు అంటే 2027 జనవరి వరకు అగ్రిమెంట్ ఉన్నా ప్రభుత్వం తొలిగించటంతో రాష్ట్ర వ్యాప్తంగా 9,260 మంది ఎండీయూ ఆపరేటర్లు రోడ్డున పడుతున్నారని అన్నారు.కనిగిరి నియోజకవర్గంలో 6 మండలాలకు సంబందించి 217 రేషన్ షాపులకు 56 ఎండీయూ వాహనాలతో ఇంటి ముంగిటకు రేషన్ సరుకులు అందించేవారని,కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఈ వాహ నాల ద్వారా జీవనోపాధి పొందుతున్న నిరుద్యో గులు రోడ్డున పడనున్నా రని ఆయన ధ్వజమెత్తారు.దేశానికే ఆదర్శంగా నిలిసిన ఎండీయూ వాహన వ్యవస్థను రద్దు చేయడం అంటే పేదవాడి నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లేనని మండిపడ్డారు.చంద్రబాబు సర్కార్ నిర్ణయంతో కోట్లాది మందికి మళ్ళీ రేషన్ కష్టాలు తప్పవు,పనులు మానుకుని రోజంతా రేషన్ డిపోల దగ్గర క్యూలైన్లో కుస్తీలు తప్పవని, సర్వర్లు మొరాయించడంతో ఉసూరుమంటూ ఇంటి ముఖంపట్టిన దుర్భర దృశ్యాలు రాష్ట్రంలో మళ్ళీ పునరావృతం కావడం ఖాయం.ఇంటింటికి నిత్యావసర సరు కుల పంపిణీ చేసే ఎండీయూ వాహనాలను కొనసాగిం చాల్సిందేనని కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సీనియర్ ఎన్టీఆర్ జయంతి వేడుకలు



నాయుడుపేట, స్వర్ణ సాగరం మే 28.

మహా నటుడు,తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు శ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను పురస్కరించుకుని నాయుడుపేట పట్టణంలో గడియారం సెంటర్ వద్ద ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి మాజీ ఎంపీ,ప్రస్తుత సూళ్లూరుపేట నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జి శ్రీ నెలవల సుబ్రమణ్యం గారు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెలవల మాట్లాడుతూ ఎన్టీఆర్ గారు 1923 మే 28 న జన్మించి సినీ చరిత్రలో మహానటుడుగా వెలుగొందారని,తర్వాత తెలుగు వారి ఆత్మ గౌరవం కాంగ్రెస్ పార్టీ డిల్లీలో తాకట్టు పెట్టిన సమయంలో తెలుగు వారి ఆత్మ గౌరవం నిలబెట్టుట కొరకు ఎన్టీఆర్ గారు 1982 మార్చ్ 29 న తెలుగు దేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ కు ముఖ్యమంత్రి అయ్యారని ప్రజలకు తెలియజేసారు.రెండు రూపాయలకు కిలో బియ్యం,పేదలందరికీ పక్కా ఇండ్లు ఇలా ఎన్నో పథకాలను అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పొయ్యారని కొనియాడారు. ఆ మహానుభావుడి జయంతి వేడుకలు రాష్ట్ర మంతటా ఇలా జరుపు కోవడం ఎంతో సంతోష దాయకం అన్నారు.ఆయన నుండి రాజకీయ వారసత్వం పొందుకున్న నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ నాయకత్వములో రాష్ట్ర టీడీపీ శ్రేణులు అందరూ పని చేయాలని పార్టీ నాయకులు,కార్య కర్తలకు పిలుపునిచ్చారు.

# పద్మావతి దేవిని దర్శించుకున్న వీరి చలపతిరావు దంపతులు



కొడవలూరు, మే 28 స్వర్ణ సాగరం :

పవిత్ర పుణ్యక్షేత్రమైన తమిళనాడు తిరుచానూరులో వెలసియున్న పద్మావతి దేవిని నెల్లూరు జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, సతీమణి కలైవాణి , చరణీ, పూజార్లచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# దుర్వాసన విషజ్వరాలతో ఇబ్బంది పడుతున్నాం... మహా ప్రభో....



కనిగిరి స్వర్ణ సాగరం మే 28

కనిగిరి పట్టణంలోనిBSNL కార్యాలయం పక్కన 10 రోజులు నుంచి చెత్త తీయకపోవ డంతో దుర్వాసనతో పందులు ఈగలు దోమల బెడద ఎక్కువ వ్యాపించడం ద్వారా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా విష జ్వరాలు భారీన పడాల్సిన వస్తుందని షోషల్ మీడియాలో వాపోతున్నారు.విషజ్వరాలు వస్తే కనీసం ఆరోగ్య సిబ్బంది కనెత్తని దుస్థితి నెలకొల్పింది.చెత్తను తీయమని వార్డు ప్రజలు మున్సిపాలిటీ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకుండా నిద్రవ్యవస్థలో ఉన్నారు.మన్సిపాలిటీ అధికారులు ఇప్పటికైనా అపరిశు భ్రముగాఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రత ముగా ఉంచాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# యోగా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి - కె. రాజేశ్వరి

కొడవలూరు, మే 28 స్వర్ణ సాగరం :



స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు యోగ వ్యాసనాలు గ్రంథాలయం లైబ్రేరియన్ కె.రాజేశ్వరి ఎలా చేయాలో అవగాహన కల్పించారు. అనంతరం జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, నీతి కథలు చదవడం, తెలుగు,ఇంగ్లీష్ పదాలు,క్రాఫ్ట్ నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం





## నాసిరకప్పు మరమతులతో మామ అంటూ

## చేతులు దులుపుతున్న పురపాలక అధికారులు

స్వర్ణ సాగరం, సూళ్లూరుపేట మే 28 :

సూళ్లూరుపేట కోళ్ళమిట్ట ప్రాంతం నుండి ఆత్రేయ వీధికి వెళ్లే మార్గంలో ఇరుకుమయంగా ఉన్న ఈ ప్రదేశములో ఉన్న మురికి కాలువ పై మార్గం సరిగా లేకపోవడంతో అట్టుగా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారని వార్త కథనాలు ప్రచురితమైన అనంతరం సమస్యలపై స్పందించిన సూళ్లూరుపేట పురపాలక అధికారులు సైతం తక్షణమే స్పందిస్తూ ఇక్కడ సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపుతూ ఇబ్బందికరంగా ఉన్న మురికి కాలువ పై మరుమతుల్లో భాగంగా సిమెంట్ కాంక్రీట్ రాళ్లను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు.ఏదో ఏర్పాటు చేశాం అన్నట్టు నాసిరకపు కాంక్రీట్ యాష్ రాళ్లను ఏర్పాటు చేసి పైన పటారం లోన లొటారం అన్న చందంగా మున్సిపల్ అధికారులు చేతులు దులుపుతున్నారు.ఇరుకైన ఈ ప్రాంతం మీదగా పట్టణంలోని పలు ముఖ్యమైన ప్రాంతాలకు వెళ్లే ప్రదేశం మార్గం కావడంతో అధికంగా వాహనదారులు మరియు పాదాచార్యులు రాకపోకలు సాగిస్తుంటారు దీంతో ఈ ప్రాంతమంతా అనునిత్యం ఈ ప్రాంతమంతా రద్దీగా ఉంటుంది.ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనాలు ఆటోలు పయనించే మార్గంలో బుధవారం ఓ ఇటుకల లారీతొ ఇరుకుగావున్న ప్రాంతంలో వెళ్లేందుకు ప్రయత్నించగా లారీ ఈ క్రమంలో మురికి కాలువపై వేసిన నాసిరకపు సిమెంటు రాళ్లపై కి లారీ ఎక్కడంతో కాలువలోకి దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరిపించుకున్నారు.లారీ బరువుకి కాలువపై వేసిన నాసిరకం కాంక్రీట్ బండలు విరిగిపోవడం లారీ కుంగిపోయింది.దీంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది.సమాచారం అందుకున్న మున్సిపల్,పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని లారీని జెసిబి సాయంతో పక్కకు తీశారు.అయితే ఇక్కడ సమస్యను పరిష్కరించేలా మురికి కాలువపై వేసిన రాళ్లు మున్నాళ్ళకే పగిలిపోవడంతో ఎంత నాసిలోకపు బండలను కొండలను ఏర్పాటు చేశారు ఈ సన్నివేశమే ఉదాహరణ.ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య స్పందిస్తూ త్వరలో ఇక్కడ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



# మాజీ వ్యవసాయ శాఖా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అక్రమ అరెస్టు.

**నాయుడుపేట స్వర్ణ సాగరం మే 28.**

మాజీ వ్యవసాయ శాఖా మంత్రి,నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డిని కూటమి ప్రభుత్వం కక్ష పూరితముగా అన్యాయముగా అరెస్టు చేసి జైలుకు పంపి 14 రోజుల రిమాండ్ విధించింది అని నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ జలదంకి వెంకట కృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు.ప్రజలకు చెప్పిన వాగ్దానాలను అన్నిటినీ గత వైసీపీ ప్రభుత్వం ఎంతో పకడ్బందీగా అమలు చేసి చూపించింది అని,ప్రజలు చంద్రబాబు నాయుడు మాయ మాటలకు మోసపొయ్యి ఓట్లు వేసి ఇప్పుడు బాధపడుతున్నారు అని తన ఆవేదన వ్యక్త పరిచారు.కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో ఏమి వెలగబెట్టింది అని,కడపలో మహానాడు కార్యక్రమం జరుపుకుంటున్నారు అని తెలుగు దేశం పార్టీని ఎద్దేవా చేశారు.ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా,మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు చిత్తశుద్ధితో అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా ఎత్తి వేశారు అని కూటమి వారిని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని టీడీపీ కి హెచ్చరికలు జారీ చేశారు.దేవుని దయ వలన గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరు అవుతుందని మళ్ళీ వైసీపీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తారని తన ఆశాభావం వ్యక్తంచేశారు.రాష్ట్రంలో అక్రమ అరెస్టులు ఎంతో కాలం కొనసాగవని తిరిగి మా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వొచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పదని పసుపు పార్టీ వారిని జలదంకి వెంకట కృష్ణారెడ్డి హెచ్చరించారు.

## ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

– టిడిపి సీనియర్ నాయకులు బాల కృష్ణ.

**విడవలూరు, మే 28 స్వర్ణ సాగరం :**



తెలుగుజాతి అభిమానుల హృదయాల్లో అవతార పురుషుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావును మరువలేనిదని సీనియర్ టిడిపి నాయకులు తాత బాలకృష్ణ పేర్కొన్నారు. 102 వ ఎన్టీఆర్ తెలుగు జాతి ఆణిముత్యం యుగపురుషుడు జయంతి వేడుకలు మండలం పార్లపల్లి గ్రామం మల్దేవి సెంటర్లో ఘనంగా టిడిపి నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి వన్నెతెచ్చిన కీర్తిమంతుడు, నీతివంతమైన రాజకీయాలకు నిజాయితీగా అందరి హృదయాల్లో నిలిచిన ఎన్టీఆర్ అని కొనియాడారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏగూరు చంద్రారెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగ" తో మానసిక వికాసాన్ని పొందవచ్చు...



**కనిగిరి స్వర్ణ సాగరం మే 28**

మానవ మనుగడలో భాగంగా మానసిక వికాసం పెంపొందించుకోవడానికి యోగ ఎంతో దోహదపడుతుందని ఎంపీడీవో ప్రభాకర శర్మ డిప్యూటీ ఎంపీడీఓ రాం ప్రసాద్ అన్నారు.జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమంపై అధికార యంత్రాంగానికి మరియు ప్రజలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక స్థిరత్వానికి యోగాను నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూ పాటించాలని అన్నారు. అప్పుడే మన ఆరోగ్యం మన అదుపులో ఉంటుందని ఆయన సూచించారు.ఈ యోగాకు వయోపరిమితి లేదని, బాలల దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు పాటించవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## నరుకూరు గిరిజన కాలనీలో గిరిజనులకు చైతన్యం కలిగిస్తున్న పొట్లూరి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 28**



మండలం లోనినరుకూరు పంచాయతీ లో నరుకూరు గిరిజన కాలనీలోని గిరిజన బాలబాలికలను గురుకుల పాఠశాలలలో చేరి విద్యావంతులు కావాలని సమాజం లో ఉన్నత స్థాయికి చేరాలని చైతన్య పరుస్తున్న జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమళ గారు, ITDA అధికారులు శాంతి గారు, శాంతికుమారి గారు, యేనాడీస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు స్థానిక గిరిజన బాలబాలికలు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ దొంగతనం కేసులో ముగ్గురు ముద్దాయిల అరెస్ట్



దొంగలించబడ్డ ట్రాక్టర్ తో పాటు ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**గుడిపాల స్వర్ణ సాగరం మే 28**

మండల పరిధిలోని చిత్తూరు వేలూరు జాతీయ రహదారి పానాటూరు కృష్ణ గ్రానైట్స్ వద్ద రహదారి పక్కన పార్కింగ్ చేసిన ట్రాక్టర్ ఈనెల 16వ తేదీన అర్ధరాత్రి దొంగతనానికి గురి కావడంతో ట్రాక్టర్ యజమాని ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల మేరకు దొంగతనం కాబడిన ట్రాక్టర్ కోసం సిసి టీవీ మరియు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విచారణ చేపట్టగా ట్రాక్టర్ను చిత్తూరు మీదుగా కలికిరి వైపుగా తీసుకు వెళ్లినట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు అయితే మంగళవారం అదే వాహనాన్ని తమిళనాడులో అమ్మడం కోసం ట్రాక్టర్ యొక్క నంబర్ ప్లేట్లను పెయింటింగ్ ను మార్పిడి చేసి తీసుకు వెళు తుండగా మండలంలోని చీలాపల్లి క్రాస్ వద్ద ట్రాక్టర్ను స్వాధీనం చేసుకొని కలికిరి మండలానికి చెందిన ముద్దాయిలు అవినాష్ రెడ్డి(31) నితీష్ కుమార్ రెడ్డి(19) వీరితోపాటు దొంగతనానికి పాల్పడిన మరో మైనర్ ను కూడా అదుపులోకి తీసుకొని విచారించగా వీరిపై ఇదివరకే జిల్లాలో పోలీస్ స్టేషన్ నందు పలు దొంగతనం కేసులు నమోదు అయినట్లు ఆయన తెలిపారు దొంగతనం కాబడిన ట్రాక్టర్ తో పాటు ముద్దాయిల వద్ద నుండి రెండు రాయల్ ఎన్ఫీల్డ్ 2 బజాజ్ పల్సర్ ఒక ప్యాషన్ ప్రో ఒక స్పెండర్ ప్లస్ ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు సీజ్ చేయబడిన మొత్తం సొత్తు విలువ 18 లక్షల వరకు ఉంటుందని ఆయన తెలిపారు సందర్భంగా ముద్దాయిలను రిమాండ్ కు తరలించినట్లు ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది కార్తీక్ జ్యోతి రెడ్డి ఇతర పోలీసులు పాల్గొన్నారు

## కడప మహానాడులో తగ్గువారిపల్లి టిడిపి నాయకులు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 28**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లోని తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన యువకులు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కడప లో జరుగుతున్న మహానాడు కు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో లోకనాథనాయుడు,జాకిర్, వార్డునెంబర్ షబీర్,మహేష్,ఉమాపతి,గోవిందు,సర్దార్,విజయ్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్ ఓ ఎస్ బాలల గ్రామం ఇండియా - తిరుపతి లో 2 రోజుల పాటు కెరీర్ గైడెన్స్ పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం






**స్వర్ణ సాగరం-ఏర్పేడు మే 28**

విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది వేయడమే లక్ష్యంగా, ఎస్ ఓ ఎస్ బాలల గ్రామం ఇండియా – తిరుపతి వారి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మే 27, మే 28 తేదీలలో కెరీర్ గైడెన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఏర్పేడు, శ్రీకాళహస్తి మరియు వెంకటగిరి మండలాల నుంచి ఒక్కోరోజు సుమారు 100 మంది విద్యార్థులు ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ శిక్షణలో ప్రముఖ కెరీర్ మార్గదర్శకులు, చైర్మన్– ఇంటర్నేషనల్ కమిషనర్, జె సి ఐ ఇండియా డా. యన్ బి హర్షవర్ధన్ రెడ్డి శిక్షకులుగా హాజరై, విద్యార్థులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. 10వ తరగతి తర్వాత ఉన్న విద్యా అవకాశాలు, పాఠశాలలు, వృత్తి కోర్సులు, స్కాలర్‌షిప్‌లు, మరియు వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. అలాగే, వ్యక్తిగత ఆసక్తులు, నైపుణ్యాలు మరియు లక్ష్యాలను గుర్తించి సరైన కెరీర్‌ను ఎంచుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలన్న విషయం పైన ప్రధానంగా దృష్టి పెట్టారు.విద్యార్థులు ఈ శిక్షణను స్ఫూర్తిదాయకంగా అనుభవించగా, వారి సందేహాలకు సమాధానాలు లభించి భవిష్యత్తుపై మరింత స్పష్టత ఏర్పడింది. ఈ కార్యక్రమం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో మరియు వారి కలలను కార్యరూపంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించింది.ఈ కార్యక్రమం లో ఎస్ ఓ ఎస్ బాలల గ్రామం ఇండియా కుటుంబ బలోపేతం కార్యక్రమం లొకేషన్ ఇన్‌చార్జి శ్రీ సత్యనారాయణ, కోవర్కర్ మునిరత్నం, మరియు అనిమేటర్లు క్రియాశీలంగా పాల్గొని విద్యార్థులను చర్చలకు ప్రోత్సహించారు.శిక్షణలో భాగంగా డా యన్ బి హర్షవర్ధన్ రెడ్డి గారు అభ్యాసాలు, గేమ్స్ మరియు క్రియాత్మక శైలిలో విద్యార్థులలో తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో స్వీయ విశ్లేషణను పెంపొందించడమే కాకుండా, తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకోవడం లో దోహదపడింది.

## ధరణి నాయుడు ఆధ్వర్యంలో కడప మహానాడులో పాల్గొన్న టిడిపి నాయకులు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 28**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ నేతలు ఎన్ పి విక్రం ఆధ్వర్యంలో, కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏటా నిర్వహించే మహానాడు కార్యక్రమంలో భాగంగా, అంతకన్నా ఎన్నో రెట్లు 2025 వ సంవత్సరంలో జరుపుకున్నామని, లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న ఎన్ పీ విక్రమ్ తెలిపారు. లోకేష్ పాదయాత్రతోనే అనేక సీట్లు సాధించగలిగామని, వృద్ధులకు ?4,000 పెన్షన్ పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని ఎన్ పీ విక్రమ్ ఎద్దేవా చేశారు. తాను ఈరోజు రాజకీయాల్లో ముందుకు సాగుతున్నానంటే కారణం నారా లోకేష్ అని, తన రాజకీయ గురువుగా అభిమానిస్తున్నానని ఎన్ పీ విక్రమ్ కొనియాడారు. తన పర్యటనలో ఎన్నో కార్యక్రమాలలో కలవడం తనకెంతో ఆనందంగా ఉందని ఎన్ పీ విక్రం తెలిపారు. కార్యక్రమంలో ఎన్ పీ విక్రంతోపాటు రియల్ ఎస్టేట్ మాధవ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు, లవ కుమార్,బెజవాడ నవీన్,బెజవాడ చందు,భార్గవ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

## డోర్నకల్ లో ఘనంగా ఎన్ టీ ఆర్ జయంతి వేడుకలు



**స్వర్ణ సాగరం డోర్నకల్ మే 28**

దివంగత మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలను బుధువారం ఆయన అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డోర్నకల్ పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిక్కసాని రామకృష్ణ, మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టారన్నారు. బడుగు బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన ఘనత ఎన్టీ రామారావుకె దక్కిందన్నరు. ఎన్నో సంక్షేమ పథకాలను అందించి కుల, మత, ప్రాంతాలకు అతీతంగా తెలుగు గడ్డను అభివృద్ధి చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం,నాయకులు తాళ్లూరి హనుమ,మాధ శ్రీను, అంబేద్కర్ సేవా సంఘం ఉపాధ్యక్షుడు ఏపూరి రమణయ్య, మల్లం అనిల్,మాజీ కౌన్సిలర్ పోటు జనార్ధన్, శీలం శ్రీను, రావూరి జగన్నాథం, గాజుల వేణు,చంటి, ఏపూరి కృష్ణ, ఉపేందర్,తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ కు ఘణనివాళులు అర్పించిన టీడీపీ తమ్ముళ్లు



**రేణిగుంట స్వర్ణ సాగరం మే 28**

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ టీడీపీ పార్టీ నేతలు రేణిగుంట ఎన్టీఆర్ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహనికి ముందుగా పూజించి పూల మాలలతో అలంకరించి తమ చిరస్మరణీయ నాయకుడి జన్మదిన సూచికగా భారీ కేక్ కోసి తమ అభిమానాన్ని ప్రదర్శించారు. ఎన్టీఆర్ అమర్ రహే నినాదాలతో ఆ మహనీయుడిని స్మరించారు. అనంతరం పార్టీ కార్యకర్తలకి మరియు పట్టణ ప్రజలకి కేక్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాధన్, వన్నెకుల రాష్ట్ర డైరెక్టర్ చిన్నారెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్, క్రిస్టియన్ సెల్ కార్యదర్సులు ఉదయ్, రవి, పట్టణ ఉపాధ్యక్షుడు కన్నన్ రెడ్డి, నియోజకవర్గ యువత కార్యదర్శి శోభన్, నవాబ్, జగదీష్, మేరీ, భాస్కర్ రెడ్డి, అంబి, హరి, బాబు, సుమన్, చైతన్య, సుధాకర్ నాయుడు, కోదండ, పద్మనాభం, మునిరెడ్డి, దినేష్, సుధా, సంపత్, ప్రభు, గౌస్, సుమన్ పాల్గొన్నారు.

## శ్రీ పరశురామేశ్వర స్వామి సేవలో ఎంఎస్ రేనా ప్రకాష్

**స్వర్ణ సాగరం-ఏర్పేడు మే 28**



శ్రీ పరశురామేశ్వర స్వామి సేవలో ఎంఎస్ రేనా ప్రకాష్ ఐ.ఏఏ.ఎస్ అడిషనల్ డిప్యూటీ కంట్రోల్లర్ ఆడిటర్ జనరల్ న్యూఢిల్లీ పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ కార్య నిర్వహణ అధికారి స్వాగతం పలికి స్వామివారి దర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు తాసిల్దారు భార్గవి,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వంశీకృష్ణ మాజీ చైర్మన్ బత్తల గిరి నాయుడు , గుడిమల్లం గ్రామస్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణసాగరం



# పాలేటమ్మకి పట్టు వస్త్రాలు సమర్పించిన కలికిరి మురళీమోహన్





## అమ్మవారికి గజమాల సమర్పించిన లోకేష్ రాయల్

ఐరాల మే 28 స్వర్ణ సాగరం







పాలేటమ్మకి పట్టు వస్త్రాలు సమర్పించిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్. ఐరాల బుధవారం అంగరంగ వైభవంగా పాలేటమ్మ గంగ జాతర, ఐరాల మండలం నాగవాండ్లపల్లి పంచాయతీలో కాలవ గడ్డలో వెలసిన పాలేటి గంగమ్మ జాతరను ఆలయ ధర్మకర్త వంశస్థులు అమ్మవారి జాతను ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు అంగరంగ వైభవంగా నిర్వహించారు, జాతరకు అమ్మవారి కి పట్టు వస్త్రాలు ,పాతపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ లోకేష్ రాయల్ కుటుంబ సభ్యులు, అమ్మవారికి గజమాలతో పాతపాలెం పంచాయతీ నుండి బాణసంచా మేల తాళాల మధ్య ఊరేగింపుగా ఐరాల మెయిన్ బజార్ వీధిలో నుండి అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయ ధర్మకర్తల అందజేశారు. అనంతరం అమ్మవారికి శాసనసభ్యులు మురళీమోహన్ హారతులు పట్టి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త బాలాజీ ఆలయానికి వచ్చిన వారందరికీ అమ్మవారి ప్రసాదాలు వస్త్రాలు అందజేశారు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి. హరిబాబు నాయుడు, మండలం జడ్పిటిసి వి. సుచిత్ర కన్నయ్య నాయుడు, ఐరాల మండలం కార్యనిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు, ఐరాల మండలం మాజీ మండల అధ్యక్షుడు గంధపుడి జయచంద్రయ్య, వడ్లపాటి గిరిధర్ బాబు, దేవాజి ,మాజీ జెడ్పిటిసి లత, సభాపతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పూల ప్రభాకర్, మట్టపల్లి మునిరాజులు, కాలవ గడ్డ ప్రసాద్, పాతపాళ్యం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొడిశెట్టి వేణుగోపాల్, లోకయ్య, మధుసూదన్ రావు, నరసింహులు నాయుడు, ఈశ్వర్, హేమ రాజు, మురళి, వినయ్, కిషోర్, మండలంలోని నాయకులు, అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు.






**ఢిల్లీలో ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన నాయకుడు ఎన్టీఆర్.**

**కిలో బియ్యం రూ.2/ రూపాయలకి ఇచ్చి పేదల ఆకలి తీర్చిన మహానుభావులు.**

**రాష్ట్రంలో పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన నాయకుడు.**

**మన ప్రాంతంలో సుమారు లక్ష యాభై వేల ఎకరాలు తెలుగోంగ ద్వారా రైతులు పంటలు పండించుకోగలుగుతున్నారు.**

**రెండో పంట కూడా పండించుకునే అవకాశం తెలుగు గంగ ద్వారానే జరుగుతుంది.**

**రాయలసీమకు తలమానికంగా ఉన్న సిమ్స్ హాస్పిటల్ లాంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి.**

**నేడు టిటిడిలో కొన్ని వేలమంది ఉచిత భోజనం చేస్తున్నారు అంటే అది ఎన్టీ రామారావు ఆలోచన.**

**నేడు రాష్ట్రములో ఎన్టీ రామారావు అడుగుజాడలలో నారా చంద్రబాబు నాయుడు. లోకేష్ బాబు నడుచుకుంటున్నారు.**

**రాష్ట్రంలో కార్యకర్తకు ప్రాధాన్యత ఇచ్చి కార్యకర్త పార్టీకి. ప్రభుత్వానికి అధినేత అనే నినాదంతో పార్టీని ముందుకు తీసుకు వెళుతున్నారు.**

**ఎన్టీఆర్ అంటే ఒక యుగపురుషుడు.**

**లితెలుగు జాతికి గర్వకారణం నందమూరి తారక రామారావు ఈ రాష్ట్రంలో జన్మించటం.**

**సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం.**

నాయుడుపేట.

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్లో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ ఆధ్వర్యంలో బుధవారం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసర్వ భౌమ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ ఆదేశాల మేరకు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి అక్కడ ఉన్న నాయకులు,కార్యకర్తలు అభిమానులకు పంచి పెట్టారు.. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అన్న కాంటీన్ లో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పేద ప్రజలకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగు జాతిని ప్రపంచానికి చాటిన నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ప్రజల గుండెల్లో నిలిచిన దేవుడు, బడుగు బలహీన వర్గాల,సంక్షేమ పథకాలు,రాజకీయ భవిష్యత్తుకు కృషి చేసిన పాలకుడు,ఆంధ్ర ఆడపడుచులకు అన్న, ప్రజల గుండెల్లో కొలువైన మహా నాయకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు..1923 మే 28వ తేదీన కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో జన్మించి విజయవాడలో విద్యాభ్యాసం పూర్తి చేశారని తెలిపారు..కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తూ 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే రాష్ట్రం ముఖ్యమంత్రిగా గెలిచి,ఆ తర్వాత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వాటిలో పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం కిలో బియ్యం రూ.2/ రూపాయలకి ఇవ్వడం జరిగిందన్నారు.. ఒక ఉద్యోగిగా, ఒక నటుడుగా,రాజకీయ నాయకుడిగా,ఎన్నో సేవలందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెసల కిషోర్ బాబు. నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్, 786 రఫీ,టిడిపి యువ నాయకులు నెలవల రాజేష్, తెలుగుదేశం సీనియర్ నాయకులు బెరిపేట లక్ష్మయ్య. అవధానం సుధీర్,పసల జయరాజు గోపాల్,అడ్వకేట్ పసల గంగా ప్రసాద్ కట్టా వెంకటరమణారెడ్డి,నానాబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎస్ జె పొట్లపూడి రాజేష్ జువ్వలపాటి మస్తాన్, భాస్కర్ నాయుడు,కరీంభాయ్ చెంచయ్య,జివిఆర్ నాయుడు,మొండెం బాబు, వినుకొండ ధనంజయ,టిడిపి మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు..

## నవ్యాంధ్ర భవితకు దిక్సూచిలా 2025 మహానాడు

### తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి

కోట

దశాబ్దం క్రితం తిరుపతిలో నిర్వహించిన మహానాడు తర్వాత రాయలసీమలో వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో నిర్వహిస్తున్న 2025 మహానాడు నవ్యాంధ్ర భవితకు దిక్సూచిలా ఉండబోతుందని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు.మహానాడు ప్రాంగణం నుండి పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో దేశ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ముందు తెలుగుదేశం పార్టీ తర్వాత అన్న విధంగా గత 43 సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయం కొనసాగుతున్న నేపథ్యంలో పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, ఆడబిడ్డలకు ఆస్తి హక్కు, బాలికా విద్యకు ప్రోత్సాహం, మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు, లోటు విద్యుత్ నుండి మిగులు విద్యుత్ ఉత్పత్తి, రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు, సామాజిక పింఛన్లు 30 రూపాయల నుండి 4000 పెంచడం, కట్టెల పొయ్యి కష్టాల నుండి దీపం పథకంతో విముక్తి, డ్వాక్రా మహిళల సాధికారిత, ఐటీ ఉద్యోగాలతో విదేశాలలో సత్తా చాటడం, రాయలసీమ లో ఫ్యాక్షన్ ను రూపుమాపి అక్కడి రైతన్నలకు రాయితీపై సూక్ష్మ సేద్యం తదితర ఎన్నో కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ అమలు చేసి రాష్ట్ర కేంద్ర రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు.ఎన్నికైన తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు 135 మందిలో 100 మందికి పైగా 50 సంవత్సరాల లోపు వారు ఉండడం, రాష్ట్ర మంత్రివర్గంలో 17 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు ఉండడం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని తెలుగు ప్రజలకు గౌరవం గుర్తింపు లభింప చేయడంలో తెలుగుదేశం పార్టీ పాత్ర కీలకమని చెప్పారు.అందుకు కొనసాగింపుగా ప్రస్తుతం జరుగుతున్న మహానాడులో రాబోయే రోజుల్లో ముఖ్యంగా వచ్చే నాలుగేళ్లలో రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో మహిళల్ని మరింత ప్రోత్సహించే ఆశయంతో రైతన్నలకు భరోసా కలిగించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని దృఢ సంకల్పంతో మొత్తం మీద తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేటుతో అఖండ విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు సుపరిపాలనను అందించి అభివృద్ధి సంక్షేమాన్ని రెండు వైపులా పరుగులు పెట్టించి రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా మహానాడులో తీర్మానించడం జరిగిందన్నారు.

# మహానాడులో ఏర్పేడు మండలం తెలుగుదేశం నాయకులు సందడి



స్వర్ణ సాగరం - ఏర్పేడు మే 28

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల ప్రకారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కడపలో మూడు రోజులపాటు నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి విచ్చేసి సందడి చేయడం జరిగింది. ఏర్పేడు మండల ఇంచార్జ్ పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఆయన మాట్లాడుతూ కని విని ఎరుగని రీతిలో కడప గడ్డమీద తెలుగుదేశం జెండా రెపరెపలాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఏర్పేడు మండలం నుండి స్వచ్ఛందంగా మహానాడుకు తరలి వచ్చారన్నారు.ఈ కార్యక్రమానికి ex సర్పంచ్ రాయపనేని రవినాయుడు(యూనిట్ ఇంచార్జ్), గుడిమల్లం టెంపుల్ చైర్మన్ గిరినాయుడు,శ్రీకాళహస్తి కిరణ్(య స్ సెల్ యూనిట్ మెంబెర్),ఏర్పేడు విలేజ్ పార్టీ ప్రసిడెంట్ గోల్డ్ మ్యాన్,కేశినేని సుబ్రమణ్యం,నరేంద్ర నాయుడు,బాలాజీ,ఆమందూరు సర్పంచ్ గుణయాదవ్, బీసీ సెల్ హరి,యాదవ్ సంఘం ప్రెసిడెంట్ మునిరాజాయాదవ్,శివారెడ్డి,రాచేటి క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు వినతి పత్రం



నాగలాపురం -స్వర్ణ సాగరం,మే 28:

నాగలాపురం పట్టణంలోని బీసీ కాలనీ గ్రామస్తులుకు 1988 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఇంటి స్థలాలు లేనివారిని గుర్తించి వారికి ఇంటి స్థలాలను మంజూరు చేసింది.బీసీ కాలనీలో ఇంటి స్థలాలు కేటాయించి ఒక ఎకరా 80 సెంట్లు మిగులుగా ఆ స్థలములో బాలికల వసతిగృహం, అంగన్వాడి పాఠశాల,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,దేవాలయం,సచివాలయము, త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించగా 30 సెంటు స్థలము ప్రభుత్వ భూమి మిగిలి ఉన్నది.ఆ స్థలములో విద్యార్థులుకు ఆట స్థలముగా కేటాయించాలని బీసీ కాలనీ గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ హనుమాన్ నాయక్ కార్యాలయం ఆవరణంలో వినత పత్రాన్ని సమర్పించారు.వినత పత్రాన్ని స్వీకరించిన తహసిల్దార్ ప్రభుత్వ భూమిని రికార్డులు పరంగా పరిశీలించి గ్రామ రెవెన్యూ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లుగా గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు పెద్దలు ప్రజలు పాల్గొన్నారు,

# ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీఆర్



గుడిపాల స్వర్ణ సాగరం మే 18

గుడిపాల ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు చిత్తూరు ఎమ్మెల్యే తండ్రి గురజాల చెన్నకేశవులు నాయుడు అన్నారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ 102 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రిగా ఎన్నికైన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఆయనను కోల్పోవడం రాష్ట్ర ప్రజలకు తీరని లోటుని తెలిపారు అనంతరం భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు అనంతరం అన్న క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలాజీ నాయుడు సాంబశివ నాయుడు అనిల్ కుమార్ సుమతి మురళి హేమాద్రి నాయుడు బాలసుబ్రమణ్యం అరుణ్ కుమార్ సుబ్రహ్మణ్యం గౌడ్ మధుసూదన్ గోపి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'మిరాయ్'..

'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకున్న తేజ సజ్జా.. ఇప్పుడు మరోసారి సూపర్ హీరోగా అలరించేందుకు సిద్ధమైపోయాడు. 'మిరాయ్' మూవీతో రాబోతున్నాడు. తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. అలానే మూవీ కొత్త రిలీజ్ తేదీని కూడా ప్రకటించారు. తేజ సజ్జా హీరోగా నటిస్తున్న 'మిరాయ్'లో పవర్‌ఫుల్ విలన్‌గా మంచు మనోజ్ కనిపించబోతున్నాడు. టీజర్ అయితే బందోబస్తుగా ఉంది. ప్రభాస్ 'కల్కి' తరహాలో త్రేతా యుగం, కలియుగం మధ్య ఏదో లింక్ ఉన్నట్లు చూపించారు. విజువల్స్ మాత్రం టాప్ నాచ్ ఉన్నాయి. అలానే లొకేషన్స్ కూడా అదిరిపోయాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్?తో నిర్మించింది. తొలుత అనుకున్నట్లు ఆగస్టు 1న కాకుండా సెప్టెంబరు 5న ఏడు భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మరి తేజ సజ్జా ఈసారి హిట్ కొడితే.. పాన్ ఇండియా వైడ్ హీరోగా సెటిలైపోవచ్చు. విలన్‌గా మనోజ్ కూడా అంచనాలు పెంచేలా కనిపించాడు. చివర్లో రాముడి ఎంట్రీ ఉందన్నట్లు చూపించి ఆసక్తి పెంచారనే చెప్పొచ్చు.

# కథ నచ్చడంతో నేనే నిర్మించా: రూపేష్



"ప్రస్తుతం మన సినిమాల్లో స్వచ్ఛమైన ప్రేమను చూపించడం లేదు. మా 'షష్టిపూర్తి' చిత్రంలో కుటుంబ అంశాలతో పాటు అన్ని రకాల భావోద్వేగాలను చూపించాం. అలాగే అందమైన ప్రేమకథ కూడా ఉంది. ఇందులోని పాత్రల్ని చూస్తే తమని తాము చూసుకున్నట్టుగా ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు" అని హీరో%-%నిర్మాత రూపేష్ తెలిపారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో, రూపేష్, ఆకాంక్షా సింగ్ జంటగా నటించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్‌పై రూపేష్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో రూపేష్ విలేకరులతో మాట్లాడుతూ%-% "షష్టిపూర్తి' కథను రాజేంద్ర ప్రసాద్‌గారి కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకు పాత్ర కోసం నన్ను సంప్రదించారు. పవన్‌గారు చెప్పిన ఈ కథ బాగా నచ్చడంతో ఈ కథని రాజీ పడకుండా తీయాలనే ఆలోచనతో నేనే నిర్మించాను. ఔట్‌పుట్ చూసుకున్నాక... కథ విన్నప్పుడు కంటే రెండింతల సంతృప్తి కలిగింది. పవన్‌గారు అంత బాగా తెరకెక్కించారు. మా చిత్రానికి ఇళయరాజా, తోట తరణివంటి పెద్ద సాంకేతిక నిపుణులు పని చేయడంతో బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువైంది. అయితే ఆ ఖర్చు అంతా తెరపై కనిపిస్తుంది. మా ఆయి ప్రొడక్షన్స్ అంటే మా అమ్మ ప్రొడక్షన్ అని అర్థం. నేను నటించిన తొలి చిత్రం '22'. అయితే ముందుగా 'షష్టిపూర్తి' విడుదలవుతోంది. '22'ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాం. నా తర్వాతి సినిమాలకు రెండు మూడు కథలు సిద్ధంగా ఉన్నాయి" అని చెప్పారు.



# ఆ సినిమాకి వెళ్తే హీరో కార్తీని థియేటర్ నుండి బయటకు నెట్టేశారా!

సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తనదైన టాలెంట్‌తో మంచి పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్నాడు హీరో కార్తి. పరుత్తివీరన్ (2007) సినిమాతో నటుడిగా అడుగుపెట్టిన కార్తీ అంతకముందు మణిరత్నం దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించాడు. కార్తి సినిమాలకి తమిళంలోనే కాక తెలుగులోను మంచి క్రేజ్ ఉంది. ఆయన పలు తెలుగు సినిమాలలోను నటించి మెప్పించాడు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ పోతున్నారు కార్తి. ఇప్పుడు ఆయనకి సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. కార్తీకి చిన్నప్పటి నుండి సినిమాలు అంటే చాలా పిచ్చి. ఏ కొత్త సినిమా వచ్చిన వెంటనే చూడాల్సిందే. కాలేజీ రోజుల్లో చదువుకునేటప్పుడు 'రంగీలా' సినిమాని ఎన్నిసార్లు చూశానో లేక్కే లేదు అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఇక ఆ సినిమాలోని తన్హా తన్హా పాటకు ఫిదా అయిపోయి తరుచూ థియేటర్‌కి వెళ్లి ఆ పాటని చూసేవాడట. ఒకసారి టిక్కెట్‌కి డబ్బులు లేకపోవడం వలన దొంగచాటుగా థియేటర్‌కి వెళ్ళాను. నా హడావిడి చూసి థియేటర్ సిబ్బంది టిక్కెట్ అడగడంతో నా దగ్గర లేదని చెప్పాను. దాంతో నన్ను బయటకి గెంటేశారు. అప్పుడు పంతానికి పోయి ఆ నెక్ట్స్ షోకే టిక్కెట్ తీసుకుని మళ్లీ సినిమా చూశా అని తన చిన్ననాటి ఘటనను గుర్తుచేసుకున్నారు కార్తి. కేవలం సినిమా కోసమే కాదు, సంగీతంపై తనకున్న ఇష్టం అలా ఉండేదని కార్తి వెల్లడించారు. ఇక కాలేజీ చదివే రోజుల్లో టికెట్ లేకుండా వెళ్లిన కార్తి, ఇప్పుడు కోలీవుడ్?లో స్టార్ హీరోగా ఓ వెలుగు వెలుగున్నారు. 'ఆవారా' సినిమాతో అదరగొట్టిన కార్తి ఆ తర్వాత 'యుగానికి ఒక్కడు', 'ఊపిరి' 'శకుని', 'ఖాకీ', 'ఖైదీ' సినిమాలతో తనకంటూ ఫ్యాన్ బేస్ ఏర్పర్చుకున్నారు.

# కన్నప్ప నుంచి 'శ్రీకాళహస్తి' ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'కన్నప్ప' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, విడుదలకు నెల రోజుల సమయం మాత్రమే ఉండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేశారు మంచు విష్ణు. ఈ నేపథ్యంలోనే సినిమాలోని ఒక ప్రత్యేక భక్తి గీతాన్ని తాజాగా విడుదల చేశారు మేకర్స్. 'కన్నప్ప' చిత్రం నుండి "శ్రీకాళహస్తి" అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ భక్తి గీతానికి ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటను ఆలపించారు. వారి గాత్రం ఈ పాటకు మరింత ఆధ్యాత్మికతను జోడించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. స్టీఫెన్ దేవస్సీ ఈ పాటకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ ఆధ్యాత్మిక గీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటూ, సినిమాపై అంచనాలను పెంచుతోంది. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ మరియు అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు.



# ఆ సినిమా ఎందుకు చేశావ్ అని అడిగారు

బిగ్‌బాస్ 2వ సీజన్‌లో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్న నందిని రాయ్.. తర్వాత చాలా సినిమాల్లో నటించింది. కానీ దళపతి విజయ్ 'వారసుడు' చేసి మాత్రం తప్పు చేశానని అంటోంది. అందుకు గల కారణాన్ని కూడా చెప్పుకొచ్చింది. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈమె.. మిస్ ఆంధ్రప్రదేశ్‌గానూ నిలిచింది. ప్రస్తుతం అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. ఎక్కువగా బోల్డ్ రోల్స్ చేస్తూ ఫేమస్ అయింది. వారసుడు చిత్రంలో నటించడం గురించి మాట్లాడిన నందిని రాయ్.. 'విజయ్ సర్ 'వారసుడు'లో నాది చిన్న రోల్ కాదు. నెరేషన్ ఇచ్చినప్పుడు ప్రకాశ్ రాజ్ కూతురు పాత్ర, శ్రీకాంత్‌ని రెచ్చగొట్టి అతడి కుటుంబాన్ని విడదీయాలి. ఇదంతా షూటింగ్ కూడా చేశారు. కానీ ఎడిటింగ్‌లో సీన్లన్నీ తీసేశారు. మొత్తంగా చూస్తే మూవీలో 2 నిమిషాలు కూడా లేదు నా పాత్ర. రిలీజ్ తర్వాత ఎందుకు ఈ సినిమా చేశావ్ అనే ప్రశ్నలు వచ్చాయి. ఈ మూవీ చేసినందుకు మాత్రం బాధపడ్డాను. ఇదంతా నేను ఊహించలేదు. ఆ చిత్రం వల్ల నాపై నెగిటివ్ ఇంపాక్ట్ వచ్చింది. వారసుడు తరహా పాత్రలు మళ్లీ చేయను' అని చెప్పుకొచ్చింది. 2011లో '040' అనే తెలుగు సినిమాతో నందిని రాయ్ నటిగా మారింది. సుధీర్ బాబు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రంలో హీరోయిన్ రోల్ పడింది. కానీ పెద్దగా ఉపయోగపడలేదు. సిల్లీ ఫెలోస్, శివరంజని, సీఎస్ఐ సనాతన్, భాగ్ సాలే తదితర చిత్రాలైతే చేసింది గానీ గుర్తింపు మాత్రం అంతంత మాత్రంగానే వచ్చింది. అలానే తన అనారోగ్య సమస్యల గురించి కూడా నందిని రాయ్ బయటపెట్టింది. గతంలో స్నేహితులతో కలిసి గోవా వెళ్లినప్పుడు బీచ్‌లో ఎంజాయ్ చేస్తున్నా. నీటిలో ఒక గుడ్డ.. నా కాలికి పదేపదే తగులుతూ ఉంది. ఎన్నిసార్లు వదిలినా నా కాలికి చుట్టుకుంది. తీరా తీసి చూస్తే అందులో ఎవరికో చేతబడి చేసి రెండు బొమ్మలు, సూదులు గుచ్చి ఉన్నాయి. పువ్వులు, ఎవరిదో జుట్టు కూడా ఉంది. ఆ షాక్‌తో చాలా డిస్టర్బ్ అయ్యాను. మూడు రోజులు జ్వరంతో బాధపడ్డాను. దాని తర్వాత కొన్ని రోజులు అనారోగ్య సమస్యలు వేధించాయి. చావు మీద భయం వచ్చింది. దీంతో ఇంట్లో నుంచి బయటకు రావడానికి దాదాపు రెండేళ్లు పట్టింది. అప్పుడు సినిమా ఆఫర్స్ వచ్చినా అనారోగ్యం వల్ల చేయలేకపోయాయను. ఆ మూవీస్ చేసుంటే నాకు సక్సెస్ వచ్చి ఉండేదేమో అని భావోద్వేగానికి గురైంది.